


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 26 ఆగస్టు 2025 పేజీలు 13


### స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల అమలుకోసం...

## ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష!

- ఈటల, సిరికొండ, వకుళాభరణం శ్రీనివాస్‌గౌడ్ సంఘీభావం
- దీక్షను సమన్వయం చేసిన గుజ్జ సత్యం
- "రిజర్వేషన్ల అమలుకై ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలి"–ఆర్.కృష్ణయ్య



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జీతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్‌ల సాధనకోసం సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ,శాసన మండ లి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎంపీ ఈటెల రాజేందర్ .బీసీ కమిషన్ పూర్వ అధ్యక్షులు డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యామ్నాయ విధానాలు ఉన్నాయని వాటిని తెలంగాణప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని సూచించారు. మరోసారి అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచి మరోసారి బిల్లును ఆమోదింప చేయాలని, గవర్నర్‌కు రెండోసారి బిల్లును పంపినప్పుడు మిగతా 2లో

### ఆలయాల అభివృద్ధితోనే

## సనాతన ధర్మరక్షణ

### ఈటల రాజేందర్



ఉప్పల్ మేజర్ న్యూస్ : మన సంస్కృతిని, సనాతన భారతీయ ధర్మాన్ని పరిరక్షించుకోవడానికి ఆలయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఈటెల రాజేందర్ అన్నరు. మల్లపూర్ కేబుల్ చౌరస్తాలో శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 అడుగుల శ్రీ విశ్వరూప అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణ సుందరీకరణ పనులకు సోమవారంనాడు ఆయన శంఖు స్థాపన చేశారు. ఆలయాలతో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని, ముఖ్యంగా యువత ప్రశాంత జీవనం గడపడానికి ఇది ఎంతైనా అవసరమని అన్నారు. భక్తుల సౌకర్యార్థం విగ్రహం చుట్టూ రేకుల షెడ్డు నిర్మాణం ఆయనే స్వహస్తాలతో భూమిపూజ చేసి, షెడ్డు పిల్లర్ నిలబెట్టడంతో ఈరోజు వైభవంగా ప్రారంభమైంది. మిగతా 2లో

## కావూరి హిల్స్ మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

### క్షేత్ర స్థాయిలో ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మెజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగరంలోని దుర్గం చెరువు సమీపంలోని కావూరి హిల్స్ లో మురుగు నీటి సమస్యకు జలమండలి శాశ్వత పరిష్కారం చూపనుంది. వర్షం పడినప్పుడు ఇక్కడ సీవరేజీ ఓవర్ ఫ్లో వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇతర శాఖా అధికారులతో ఆ ప్రాంతాన్ని సోమవారం సందర్శించారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి శాశ్వత పరిష్కరానికి జలమండలి, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. వరుస వర్షాల కారణంగా చెరువులోని నీటి మట్టం పూర్తి ట్యాంక్ లెవల్ (FTL) కు చేరుకోవడంతో డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో సమస్య మిగతా 2లో

## అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు భూగర్భ పంపును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# టెన్‌పిన్ బౌలింగ్ విజేతలుగా మహిపాల్ సింగ్ : సుమతి




అమీర్ పేట,మేజర్ న్యూస్: 2వ సౌత్ జోన్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో తమిళనాడుకు చెందిన మహిపాల్ సింగ్,మహిళల విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమతి నల్లబంటూ అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలిచారు.టెన్‌పిన్ బౌలింగ్ అసోసియేషన్ (తెలంగాణ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గేమ్ ఎక్స్‌ట్రీమ్ బౌలింగ్ సెంటర్‌లో ఈ టోర్నమెంట్ జరిగింది.పురుషుల ఫైనల్స్‌లో టాప్ సీడ్ మహిపాల్ సింగ్ తన సహచరుడు,7వ సీడ్ గణేష్ ఎన్టీ (తమిళనాడు)పై 52 పిన్‌ల తేడాతో (405-353) విజయం సాధించి టైటిల్‌ను గెలుచుకున్నారు.అంతకుముందు సెమీఫైనల్స్‌లో గణేష్ ఎన్టీ (387) లలిత్ కుమార్ జి (తెలంగాణ) (347),2వ సీడ్ కిషన్ ఆర్ (కర్ణాటక) (323)లను ఓడించి ఫైనల్స్‌కు చేరుకున్నారు.మహిళల విభాగంలో నేషనల్ ఛాంపియన్ సుమతి నల్లబంటూ (ఆంధ్రప్రదేశ్) హోరాహోరీగా సాగిన ఫైనల్స్‌లో కేవలం 3 పిన్‌ల తేడాతో విజయం సాధించి టైటిల్ గెలుచుకున్నారు. ఆమె 298 పిన్‌లతో హితాషా సిసోడియా (కర్ణాటక) (295), సబీనా అధికా (తమిళనాడు) (280)లను ఓడించారు. వారం రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,కేరళ, తమిళనాడు,తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల నుంచి మొత్తం 94 మంది బౌలర్లు (82 మంది పురుషులు,12 మంది మహిళలు) పాల్గొన్నారు.బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ డాక్టర్ జగదీష్ బాబు రంగిశెట్టి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.

## ప్రజల మన్ననలు చూరగొంటున్న ప్రజా పాలన : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం, అభివృద్యే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అహర్నిశలు ప్రజల కొరకు ఆలోచిస్తూ ప్రణాళిక బద్ధమైన అభివృద్ధికి బాటలు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సాగిస్తున్న ప్రజా పాలన ప్రజల మన్ననలు చూరగోంటదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో కలిసి పలు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి నిధుల నుండి 25కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గతంలో ఇదే విషయంపై మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. త్వరతగతిన నిధులను మంజూరు చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై వెంటనే నిధులను మంజూరు చేసేందుకు అధికారులకు సూచిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు.

## స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల అమలుకోసం...ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష!

**మొదటి పేజి తరువాయి :**

గవర్నర్ బిల్లును ఆమోదించక తప్పదని అన్నారు. సుప్రీంకోర్టులో కూడా పిటీషన్ వేయవచ్చునని, రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లు రోజులు గడుస్తున్నా సమాధానం రాకపోవడంపై సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం పోవచ్చునని అన్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మాట్లాడుతూ ఆర్.క్రిష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు నూరు శాతం మద్దతు తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ బిల్లును తక్షణమే అమలు చేసి స్థానిక ఎన్నికలకు పోవాలని కోరారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌ప్రభుత్వ పాలనలో ఒక్క బీసీ సీఎం కూడా లేడని మంత్రి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీలు కుటుంబపార్టీలేనని అన్నారు. ఈ రెండు పార్టీలు బీసీని ఎన్నడూ సీఎం చేయవని అన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగాఓబీసీని ఎంపిక చేసిన ఘనత బీజేపీదేనని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డివి మాయమా టలని ఈటెల విమర్శించారు. రాహుల్‌గాంధీ మెచ్చుకోవడం కాదు తెలంగాణ ప్రజానికాన్ని రేవంత్ ఒప్పించాలని, బీసీ రాజకీయ రిజర్వేషన్లపై సీఎంకు చిత్తశుద్ధి లేదని అన్నారు. తమిళనాడు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.బీసీ బిల్లు సాకుతో స్థానిక ఎన్నికలను వాయిదావేస్తే ఊరుకోమని అన్నారు. బీసీ సాంస్కృఇక కళామండలి రామలింగం బీసీ చైతన్యగీతాలు అలరించాయి.పలు బీసీ కులసంఘాల నేతలు, పలు జిల్లాల బీసీ నేతలు పాల్గొన్నారు.ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో జరిగిన ఈ సత్యాగ్రహ దీక్షను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం సమన్వయం చేసారు. స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్దంగా పెట్టాలని గుజ్జసత్యం కోరారు. పార్టీల పరంగా రిజర్వేసన్లు వద్దని అన్నారు

. బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లలో వాటా కావాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం ఇంకా ఎన్నిరోజులని ఆయన ప్రశ్నించారు.బీసీ సంక్షేమ హాస్టళ్ళ నుండి బీసీ నేత నీలం వెంకటేశ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు సత్యాగ్ర హ దీక్షకు తరలివచ్చారు. బీసీ మహిళానేత శారదాగౌడ్, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# కావూరి హిల్స్ మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

**మొదటి పేజి తరువాయి :**ఏర్పడుతున్నట్టు అధికారులు ఎండీకి చెప్పారు. వర్షాల కారణంగా ఏర్పడిన డ్రైనేజీ ఓవర్‌ఫ్లోను అయన పరిశీలించారు. వెంటనే సీవరేజ్ లైన్ లను డి-సిల్టింగ్ చేసి మురుగుకు అడ్డకట్టు వేయాలని అధికారులకు సూచించారు.అలాగే ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తగిన విధంగా శాశ్వత పరిష్కరానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ అధికారులను ఆదేశించారు.మరోవైపు సమస్య పరిష్కారానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సమీపంలోని భవణాలనుంచి ఉత్పన్నమయ్యే సీవరేజ్‌ను దుర్గం చెరువు ఎస్టీపీ ఐఎండి వద్ద అనుసంధానం చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వర్షపు నీటి కాల్వలో మురుగు చేరకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాంటి పాయింట్లను గుర్తించి వర్షపు నీటి కాల్వ నుంచి సీవరేజ్ లైన్ ను వేరు చేసి ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. దుర్గం చెరువు అవుట్ లెట్ వద్ద ఉన్న స్లూయిస్ వాల్వ్ లను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. దుర్గం చెరువు ఎస్టీపీని సందర్శన గతంలో ప్రారంభమైన దుర్గం చెరువు దగ్గర ఉన్న జలమండలి 7 ఎంఎల్డీల సామర్థ్యం గల మురుగునీటి శుద్ది కేంద్రాన్ని ఎండీ అశోక్ రెడ్డి సందర్శించారు. మురుగునీరు శుద్ది ప్రక్రియను ఎండీ పరిశీలించారు. ఎస్టీపీల్లో ఇన్ లెట్, అవుట్ లెట్ ను పరిశీలించిన ఎండీ అనంతరం ఎస్టీపీ పర్యవేక్షణ ఆన్ లైన్ లో పర్యవేక్షణ కోసం ఏర్పాటు



చేసిన స్కాడా రూమ్ ని సందర్శించి స్కాడా పనితీరు పరిశీలించి ఆన్ లైన్ లో అందుబాటులో ఉండే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జలమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ఎస్టీపీల పనితీరు, వస్తున్న ఇన్ ఫ్లో, శుద్ధి చేసిన నీటి నాణ్యత వివరాలు ఎప్పటికప్పుడు తెలిసేలా ప్రధాన కార్యాలయంలో డాష్ బోర్డు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్టీపీలో పరిసరాలను శుభ్రంగా ఉంచి అవకాశం ఉన్న చోట మొక్కలను పెంచి ఎస్టీపీ సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి సీజీఎమ్ లు పద్మజ, నారాయణ, జీఎంతో పాటు జలమండలి, జిహెచ్ఎంసి లేక్ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సోమవారం తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, వి ఎస్ ఎస్ ఏ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వి ఎస్ ఎస్ ఏ ప్రాజెక్టు మేనేజర్ రాఘవ, బాలరాజు బృందాలు విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్, చెడు వ్యసనాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ యాదగిరి, శారద, ధనరాజ్, దుర్గాప్రసాద్, కైలాస్, యాకయ్య, విశ్వరూపం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం

**మొదటి పేజి తరువాయి :**ఆయన మాట్లాడుతూ దేవాలయానికి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా భూగర్భ పంపును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారమును వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ కుమార్, సభ్యులు రవీంద్ర చారి, జయశ్రీ, వెంకటేష్ గౌడ్, కిరణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరాగౌడ్, పాపిరెడ్డి, అజమ్, మద్ది శీను, త్రివేణి, నాగరాజు, ప్రభాకర్, హనుమంత్, నేతి శంకర్ గుప్తా, పార్షి ప్రకాష్ గుప్తా, తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగురి ప్రవీణ్ గుప్తా, రమేష్ గుప్తా, సతీష్ బాబు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధితోనే సనాతన ధర్మరక్షణ

**మొదటి పేజి తరువాయి :**

ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి వి ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పోరేటర్లు శ్రీ పి దేవేందర్ రెడ్డి, శ్రీ ప్రభుదాస్, శ్రీ శాంతి సాయిజెన్ శేఖర్, మాజీ కార్పోరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీ గొల్లూరి అంజయ్య, విహెచ్ పి అధికార ప్రతినిధి శ్రీ రావినూతల శశిధర్, ఎమ్మార్పిఎస్ నాయకులు బాబు, పలు పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు. శ్రీ రామానుజ సేవాట్రస్టు చైర్మన్ డా. ధనుంజయ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ ఈటెల రాజేందర్ సహా రాజకీయ ప్రముఖులందరికీ పేరుపేరునా హృదయ పూర్వక కృత్షతలు తెలియజేశారు. శంకుస్థాపన కార్యక్రమం తర్వాత వందలాది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.



మట్టి గణపతిని అందుకోవడం ఆనందంగా ఉందని యూసఫ్ గూడ బీజేపీ నాయకులు డి.లక్ష్మకన్ రెడ్డి పేర్కొన్నారు. మట్టి గణపతి ప్రచారం లో భాగంగా వాసవి సంఘం ఆధ్వర్యం లో మట్టి గణపతిని సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ అందజేశారు. కార్యక్రమం లో బుజ్జి, మహేష్, సాయి, నవీన్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్

# ఖైరతాబాద్ గణనాథుడికి చేనేత పట్టు వస్త్రాలు

## ● సమర్పించనున్న ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ●75 అడుగుల జంధ్యం, కండువా, గరిక మాల



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్ లో కొలువుదీరిన శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతికి ఖైరతాబాద్ పద్మశాలి సంఘం పట్టు వస్త్రాలతో పాటు 75వ అడుగుల జంధ్యం, చేనేత నూలు కండువా గరిక మాలాలను సమర్పించనుంది. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది సైతం మహా గణపతి, గణపతికి ఇరువైపులా కొలువుదీరిన దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కదారి శ్రీధర్ తెలిపారు. సోమవారం మహాగణపతికి సమర్పించనున్న పట్టు వస్త్రాలను సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి లతో కలిసి మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత మహాగణపతికి పద్మశాలి సంఘం తరపున తమ వంతుగా పట్టు వస్త్రాల సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. నైపుణ్యవంతులైన చేనేత కళాకారులు నిష్ఠగా ఈ వస్త్రాలను తయారు చేయించినట్లు చెప్పారు. ఈనెల 27న ప్రత్యేకంగా అలంకరించిన గుర్రపు బగ్గీలో పట్టు వస్త్రాలను ఉంచి రాజు చౌరస్తా నుంచి ఒగ్గుడోలు, కుసాడి నృత్యం కోలాటాల నడుమ భారీ ఊరేగింపుగా గణనాథుడు చెంతకు చేర్చుతామని చెప్పారు. భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా కొనసాగనున్న ఈ మహా కార్యానికి ముఖ్య అతిథులుగా మాజీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు, ఐఏఎస్ అధికారి వెంకటేష్ నామిని, ఐపీఎస్ అధికారులు ఎం శ్రీనివాసులు, విశ్వ ప్రసాద్, రావిరాల వెంకటేశ్వర్లు, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్ పీ చెన్నూరి రూపేష్, బీసీ గురుకులాల కార్యదర్శి సైదులు, దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓ శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, మాజీ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ శివానంద ప్రసాద్ తదితరులు హాజరై మహాగణపతి, గణపతి, గౌరీ తనయుడికి ఇరువైపులా కొలువుదీరిన దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం -పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ సూచించారు.మట్టి గణపతులు ఇంట్లోనే నీటి తొట్టిలో నిమజ్జనం చేయవచ్చని తెలిపారు.మట్టి వినాయకుడిని పూజించడం ప్రకృతి ఆరాధనలో భాగమని నర్సింగ్ రావు పటేల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పివోపి తో జరిగే కాలుష్యం,అనార్థలను నేటి తరానికి వివరించి మట్టి ప్రతిమల విశిష్టతను తెలియజేయవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు.మట్టిని భూమాతకు ప్రతిరూపంగా భావిస్తారు, మట్టి వినాయకుడిని పూజించడం అంటే భూమాతను పూజించినట్లేనని పూర్వీకులు పేర్కొన్నారని నర్సింగ్ రావు పటేల్ వివరించారు.

# మరో బిసి మండల్ ఆర్. కృష్ణన్న

### ధర్నా చౌక్ సత్యాగ్రహ దీక్షలో

### బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం, మేజర్న్యూస్ఃబిసి నేత ఆర్. కృష్ణన్న బిసి ల గొంతుక అని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షలో బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొని ఆర్. కృష్ణయ్యకు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుఉ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల పితామహుడు బిసి మండల్ జయంతి రోజున ఆర్. కృష్ణన్న సత్యాగ్రహ దీక్ష చేపట్టడం సంతోషకరమన్నారు. మరో బిపి మండల్ ఆర్. కృష్ణన్న అని కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు గ్రామ గ్రామాన దీక్షలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎస్పీ కిష్టయ్య యాదవ్, బిసి జన చైతన్య వేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బోయిన మహేష్ యాదవ్, గోపాల్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ వనస్థలిపురంలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

### మాంగల్యాన్, చంద్రయాన్, అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ తదితన నమూనాలు ప్రదర్శించిన విధ్యార్థులు

### విధ్యార్థుల ప్రతిభను అభినందించిన చీఫ్ గెస్ట్ ఇసాన్త్ దుబే






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃచంద్రయాన్ - 3 విజయానికి గుర్తుగా ఆగస్టు 23వ తేదీన భారతదేశం నేషనల్ స్పేస్ డేగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆగస్టు 23 శనివారం లోటస్ల్యాప్ పాఠశాల వనస్థలిపురం నందు జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల విధ్యార్థులలో అంతరిక్ష పరిశోధన పై ఆసక్తి పెంచే విధంగా స్పేస్ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్, మాంగల్యాన్, చంద్రయాన్ -3, పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి, నారీశక్తి ఇన్స్పేస్, ఐఎస్ఆర్ఓ, సోలార్ సిస్టమ్ తదితర నమూనాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు అంతరిక్ష పరిశోధనా కేంద్రంలో ఒక సభ్యుడైన ఇసాన్త్ దుబే ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులను వివిధ అంశాలలో ప్రోత్సహించి ప్రదర్శనలో ప్రదర్శించిన అంశాలను, విధ్యార్థుల యొక్క కృషి, ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎ. శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు నిరంతర కృషి, పట్టుదలతో పరిశోధనా రంగంలో రాణించేలా కృషి చేయాలని, లోటస్ల్యాప్ విద్యా సంస్థ బట్టి విధానానికి విరుద్ధంగా ప్రాజెక్ట్, ప్రాక్టికల్ విద్యా విధానానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులలో అంతరిక్ష పరిశోధన ఐ ఆసక్తి పెంచడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి పాఠశాల యొక్క ప్రోత్సాహాన్ని, విధ్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంజులారెడ్డి, జోనల్ ప్రిన్సిపాల్ ఉషాకిరణ్, ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, ఇన్చార్జిలు, ఆధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేస్తాం

## - బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ టి చిరంజీవులు - ఘనంగా జరిగిన రంగారెడ్డి జిల్లా బీసీఐఎఫ్ సదస్సు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మహనీయుల స్ఫూర్తితో 42% బీసీ రిజర్వేషన్ల కొరకు పోరాటం చేయాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ టి చిరంజీవులు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఎల్బీనగర్లోని స్వకులశాలి భవన్లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రంగారెడ్డి జిల్లా సదస్సు బీసీ మహనీయుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారూ. గతంలో మహాత్మా పూలే, సావిత్రిబాయి పూలే, బిపి మండల్, శివశంకర్ లాంటివారు చేసిన పోరాటాల వల్ల బీసీలకు కొంత రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 375 సంవత్సరాల క్రితమే పోరాడి రాజ్యస్థాపన పరిపాలన చేసిన సర్దార్ పాపన్న ఆలోచన గొప్పదని ఆయన కొనియాడారు. వి.పి.సింగ్ మండల్ కమిషన్ అమలు చేయడం వల్ల బీసీలకు రిజర్వేషన్లు దక్కాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ఇప్పటికే బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం పోరాటాలు చేస్తుందని చెప్పారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఏ రంగం చూసిన అగ్రకులాలే కబ్జా చేసే వారు రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని శతకోటీశ్వరులుగా ఎదగారని ఆయన వివరించారు. రాజ్యాధికారం సాధిస్తే తప్ప ఆత్మగౌరవం, అభివృద్ధి జరుగుతుందని ఆయన సందర్భంగా సూచించారు. అగ్రకులాల జనాభాకు మించి అన్ని అనుభవిస్తున్నారని, అదే సమయంలో బీసీలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా చిరంజీవిలు కు అసెంబ్లీ నమోనాను బహూకరించారు, కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు, ఈ సభకు సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు ఒంటెద్దు నరేందర్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫోరం అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు చామకూర రాజు, కేవీ గౌడ్, కర్నాటి మనోహర్ నేత, నక్క మహేష్ యాదవ్ ,చెన్నా శ్రీకాంత్, బొల్లం ఆంజనేయులు, కర్నాటి మనోహర్ నేత, మవిండ్ల లింగేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, కడారి రమేష్ యాదవ్, పాలకూరి అశోక్ గౌడ్, దాసోజు లలిత అవ్వారు వేణు, గౌడ్ కొండల్ గౌడ్, బైరు శేఖర్, ఘోర శ్యాంసుందర్ గౌడ్ ,దుర్గయ్య గౌడ్, ఐలి వెంకన్న గౌడ్, గోరా శ్యాంసుందర్, నకరేకంటి శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'ELE
III ADDL. JUNIOR CIVIL JUDGE
MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
O.S.No. 571 of 2025

Between:
T.Karnalamina and others ..Plaintiffs
And
D.Ragunandan and another
...Defendants

To,
All concerned

Please take notice that the above named Plaintiffs filed the above said suit for declaration to declare them that they are only legal heir of deceased T.Penta Reddy S/o.T.Malla Reddy who died on 06.02.2021 to claim All that open plot No.57, in Survey No.51 part covered under ward No.1 and block No.5 on a land admeasuring 113.00 Sq.yard or equivalent to 94.46 Sq.Meters situated at Old Alwal, Alwal village and Mandal, under GHMC, Alwal Municipal circle, Medchal-Malkajgiri District(the then Malkajgiri Mandal, Rangareddy District) and the above said suit is posted for 18.09.2025 for your appearance as such any person or persons having any claim or objection in this regard may appear before the above said Honble court on 18.09.2025 at 10.30 A.M either in person or through advocate failing which the matter will be heard and disposed off as per law.

( By order of the Court)
M/s. J.Rama Krishna
A.Hussain,Paramjith Singh,
H.No.48-19, Rami Reddy Nagar,
Quthbullapur Municipal circle and
Mandal, GHMC, Medchal District.
Ph: 9440168144

# పార్టీలకతీతంగా డివిజన్‌లో అభివృద్ధి పనులు

- గ్రీన్ పార్క్ కాలనీలో నెలకొన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా
- ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :గ్రీన్ పార్క్ కాలనీ 30 ఫీట్ రోడ్లో డ్రైనేజీ నీరు వర్షపు నీరు క్యాచ్ ఫిట్ ల నుండి బయటికి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సుమారు కోటి 25 లక్షల రూపాయలతో గ్రీన్ పార్క్ కాలనీ రోడ్ నెంబర్ 1 లో సిసి రోడ్డు నిర్మాణం ,30 ఫీట్ రోడ్లో సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడంతో అట్టి రోడ్లను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొంగర జగన్ రెడ్డి కాలనీ సభ్యులు పలు సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు. 30 ఫీట్ రోడ్లో ఎస్ ఎన్ డి పి నిదుల ద్వారా చేపట్టిన వర్షపు నీటి నాలా క్యాచ్ ఫిట్ ద్వారా వర్షపు నీరు పోవాల్సి ఉండగా భారీ వర్షాలకు అట్టి నీరు వెళ్లకుండా క్యాచ్ ఫిట్ ద్వారా మురుగునీరు బయటకు వస్తుందని వారు తెలిపారు. ఈ విషయంపై ఇటీవల జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయం ముందు ధర్నా చేసినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల రోడ్లు సరిగా క్లీన్ అవటం లేదని సిబ్బందిని పెంచాలని కోరారు. గ్రీన్ పార్క్ కాలనీ ప్రధాన ద్వారం నుండి రోడ్ నెంబర్ 17 వరకు నిత్యం రద్దీ ఎక్కువగా ఉన్నందున ఫుట్ పాత్ లపై వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ర్యాంపులు మెట్ల నిర్మాణం చేపట్టడం వల్ల వాహనదారులకు కాలినడకన వెళ్లే వారికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని తొలగించాలని కోరారు. ప్రధాన ద్వారం నుండి రోడ్ నెంబర్ 17 వరకు వి డి సి సి రోడ్డు నిర్మించాలని కోరారు. ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు వచ్చినప్పుడు చెరువులోకి నీరు పోయే విధంగా పైపులను వేసే విధంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వారు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. కాలనీ వారు జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయం ముందు ధర్నా చేసినందుకు స్పందించిన అధికారులు వర్షపు నీరు నేరుగా చెరువులోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరూర్నగర్ చెరువు గ్రీన్ పార్క్ సింగరేణి కాలనీ కన్న అదనంగా అడుగున్నర ఎత్తులో ఉన్నందున సమస్య ఉత్పన్నమవుతుందని ఆయన తెలిపారు. శంకేశ్వర బజార్ మసీదు వద్ద అవుట్లెట్ నాలుగు అడుగులు తీస్తే భారీ వర్షాలకు గడ్డి అన్నారం ప్రాంతంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని అందుకు అక్కడ డ్రైనేజీ నిర్మాణం పూర్తి అయితే కానీ అవుట్ లెట్ చేయలేరని తెలిపారు. ప్రత్యామ్నాయంగా సరూర్ నగర్ చెరువులోకి వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రీన్ పార్క్ కాలనీ ప్రధాన ద్వారం నుండి 17 వరకు అధికారులు చర్యలు తీసుకుంటుంటే కాలనీవాసులు ఎవరు అడ్డుతగలకుండా ఉండాలని అప్పుడే పనులు సునాయాసంగా జరుగుతాయని తెలిపారు. జిహెచ్ఎంసి సిబ్బందిని అదనంగా తెప్పించేందుకు ఉన్నత అధికారులతో సమావేశమై కృషి చేస్తానని తెలిపారు . కాలనీలో ఏ సమస్య ఉన్న పార్టీలకు అతీతంగా తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. కాలనీవాసులు రోడ్లపై చెత్త వేయకుండా జిహెచ్ఎంసి ఆటోలకు ఇవ్వాలని కోరారు. రోడ్లపై చెత్త వేయడం వల్ల దుర్గంధం వాసనతో ప్రజలు రోగాల బారిన పడతారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు సహకరిస్తే కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ పల్లంల బాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి ,రఘువేందర్ రెడ్డి, రామయ్య, పున్నారెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రగుప్త, దేవేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, నారాయణరెడ్డి, లింగరాజు, ఎం మధుసూదన్, జి అంజయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ గుప్తా కాంగ్రెస్ నాయకులు పల్సమ్ శ్రీధర్ గౌడ్,సుధీర్ రెడ్డి ,హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ విష్ణు వర్ధన్,శివ గౌడ్,శ్రీధర్ రెడ్డి,అనసూయ,ప్రవీణ్ రెడ్డి ,రోహిత్,నరేందర్, వెంకట్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన పద్మారావు గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళపద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సోమవారం జీహెచ్ఎంసి మట్టి వినాయక విగ్రహాల పంపిణీ పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో సైతం పర్యావరణ అనుకూల విధానాలకు స్పందన లభిస్తోందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలకు అధికార యంత్రాంగం సహకరించాలని, అన్ని ఏర్పాట్లు జరపాలని పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఆనందంగా ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో రెండవ హిల్టన్ హోటల్ అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ ప్రారంభం




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హైదరాబాద్ గచ్చిబౌలిలో 304 గదులతో కూడిన కొత్త కన్వెన్షన్ హోటల్ త్వరలో ప్రారంభం కానుంది. ఇది నగరంలో అతిపెద్ద ఈవెంట్ స్థలాల్లో ఒకటిగా నిలవనుంది.హిల్టన్ ఈరోజు ప్రకటించిన ప్రకారం, హిల్టన్ హైదరాబాద్ గచ్చిబౌలి కోసం శ్రీ వెంకటేశ్వర హోటల్స్ అండ్ కన్వెన్షన్ భాగస్వామ్యంతో ఒప్పందంపై సంతకం చేసింది. జనవరి 2029లో ప్రారంభం కానున్న ఈ హోటల్, హైదరాబాద్‌లో రెండవ హిల్టన్ ప్రాపర్టీ అవుతుంది. హైదరాబాద్‌లోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో వ్యూహాత్మకంగా ఉన్న ఈ హోటల్, హైటెక్ సిటీ, నియోపోలిస్ మరియు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభ కనెక్టివిటీని కల్పిస్తుంది.ఈ హోటల్‌లో 304 ఆధునాతన గదులు మరియు సూట్‌లు, మూడు రెస్టారెంట్లు, రెండు బార్‌లు, ఎగ్జిక్యూటివ్ లాంజ్, ఇండోర్ మరియు అవుట్‌డోర్ పూల్స్, ఫిట్‌నెస్ సెంటర్, స్పా వంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. సుమారు 62,000 చదరపు అడుగుల ఈవెంట్ స్పేస్‌లో మూడు బాల్‌రూమ్‌లు, జూనియర్ బాల్‌రూమ్ మరియు రెండు సమావేశ మందిరాలు ఉండనుండగా, ఇది హైదరాబాద్‌లో సమావేశాలు, ప్రోత్సాహకాలు, కాన్ఫరెన్స్‌లు, ప్రదర్శనల కోసం అగ్ర వేదికగా మారనుంది. హిల్టన్ దక్షిణాసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జుబిన్ సక్సేనా మాట్లాడుతూ, హైదరాబాద్ ఐటీ మరియు బయోటెక్నాలజీకి గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్నందున, హిల్టన్ యొక్క విస్తరణ ప్రణాళికలకు ఇది అనువైన గమ్యస్థానమని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర హోటల్స్ అండ్ కన్వెన్షన్ మేనేజింగ్ పార్టనర్ ఆర్. వెంకట్ రమణ మాట్లాడుతూ, హిల్టన్‌తో భాగస్వామ్యం నగర ఆతిథ్య రంగానికి, ఈవెంట్‌ల వృద్ధికి కొత్త విలువను తీసుకువస్తుందని అన్నారు. దక్షిణాసియాలో 71 హోటళ్లను నిర్వహిస్తున్న హిల్టన్, రాబోయే పదేళ్లలో ఈ సంఖ్యను 300కి పెంచాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోంది. భారతదేశంలో తన బ్రాండ్ ఉనికిని రెట్టింపు చేయాలని హిల్టన్ ఇప్పటికే ప్రకటించింది. హిల్టన్ హోటల్స్, రిసార్ట్స్ ప్రాపర్టీలు హిల్టన్ హానర్స్ లాయల్టీ ప్రోగ్రామ్‌లో భాగం కావడంతో అతిథులు ప్రత్యేక సౌకర్యాలను పొందగలరు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాలను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కాలనీలో ఉచితంగా విగ్రహాలు పంపియటం జరిగింది వెల్ఫేర్ కమిటీ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శి కమిటీ సభ్యులు యూత్ కమిటీ సభ్యులు కాలనీవాసులకు వినాయక విగ్రహాలు అందజేశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా కమిటీ సభ్యులు కాలనీవాసుల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నాం అని అన్నారు. మాకు సహకరిస్తున్న వివిధ ప్రభుత్వ అధికారులకు కాలనీవాసులకు వినాయక చవితి శుభాకాంక్షలుతెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచంద్రరావు, కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సుధాకర్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గీతంలో మెగా రక్తదాన శిబిరం

## బ్రహ్మకుమారీస్, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

## నిర్వహణ 160 మంది రక్తదానం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణిజీ 18వ పుణ్యతిథిని సార్వత్రిక సోదర దినోత్సవం (యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే)గా జరుపుకుంటారు. భారతదేశం, నేపాల్ లలో లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి, గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాలని బ్రహ్మకుమారీస్ సంకల్పించారు. ఇందులో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.బ్రహ్మకుమారీలు (చందానగర్ శాఖ) సోషల్ సర్వీస్ వింగ్ (ఆర్ఈఆర్ఎఫ్), భారతీయ రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజ హితం కోరుతూ చేసే నిస్వార్థ చర్యగా వారు అభివర్ణించారు. ప్రాణాలను కాపాడడంలో, సమాజంలో కరుణ, బాధ్యతాయుత స్ఫూర్తిని పెంపొందించడంలో స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ఈ కార్యక్రమంలో దాదాపు 160 మంది స్వచ్ఛంద సేవకులు (గీతం విద్యార్థులు) రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. రక్తదాతలకు బ్రహ్మకుమారీలు ప్రశంసా పత్రాలను, రిఫ్రెష్ మెంట్లను అందజేశారు. ఈ శిబిరంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్, రెడ్ క్రాస్ వైద్యులు చురుకుగా పాల్గొని, రక్తదానం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. వైద్య నిపుణుల ప్రకారం, ఒక యూనిట్ రక్తం ముగ్గురి నుంచి నలుగురి ప్రాణాలను కాపాడుతుందని, ఒకటి రెండు రోజులలో శరీరం కొత్త రక్తాన్ని నింపుకుని దాతలను తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతుంద న్నారు. రక్తదానం ఇనుము స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుందని, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. రక్తదానానికి ముందు ఉచిత ఆరోగ్య పరీక్షలు (రక్తపోటు, హిమోగ్లోబిన్ వంటివి) ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో సాయపడతాయన్నారు. అంతేగాక, దాతలు అంతర్గత శాంతి, సంతృప్తి, ఆనందాన్ని అనుభవిస్తారని నిపుణులు పేర్కొన్నారు.

# సభ్యత్వ నమోదు కోసం వెబ్‌సైట్ శిక్షణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణ సభ్యత్వ నమోదు ప్రచారం, వెబ్‌సైట్ శిక్షణకు సంబంధించి 5 జోన్‌ల సమన్వయకర్తలు, వివిధ శాఖల ఆఫీస్ బేరర్‌లతో రాఘవ రతన్ టవర్‌లోని అగర్వాల్ సమాజ్ మీటింగ్ హాల్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల ఆఫీస్ బేరర్‌లను సభ్యత్వ ప్రచారంతో అనుసంధానించడం, అగర్వాల్ సమాజ్ తెలంగాణ యాప్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించడం జరిగింది. తొలుత అగ్రసేన్ జీ మహారాజ్ పూజార్చనలతో సభను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మొదటి సెషన్‌లో ఈస్ట్ జోన్ సమన్వయకర్త మహేంద్ర అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, రెండవ సెషన్‌లో వెస్ట్ జోన్ సమన్వయకర్త ముకుంద్‌లాల్ అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, మూడవ సెషన్‌లో నార్త్ జోన్ సమన్వయకర్త దినేష్ అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, నాల్గవ సెషన్‌లో సౌత్ జోన్ సమన్వయకర్త టి. సునీల్ కుమార్ , ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, ఐదవ సెషన్‌లో సెంట్రల్ జోన్ సమన్వయకర్త డి.పి. అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు సమాచారం అందించారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు సంజయ్ పసారి, రామావతార్ గుప్తా, వినయ్ అగర్వాల్, ఐటీ సెల్ కమిటీ చైర్మన్ రితేష్ అగర్వాల్, వైస్ చైర్మన్ ప్రేమ్ అగర్వాల్, రాజ్ కుమార్ అగర్వాల్, ఆశిష్ దోచానియా వెబ్‌సైట్ గురించి అందరికీ వివరంగా తెలిపారు. ఈ సమావేశంలో సుమారు 180 మంది సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఐటీ కమిటీ చైర్మన్ రితేష్ అగర్వాల్, వైస్ చైర్మన్ ప్రేమ్ అగర్వాల్, రాజ్‌కుమార్ అగర్వాల్, ఆశిష్ దోచానియాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐదు జోన్‌ల సమన్వయకర్తలు ఈ సభ్యత్వ ప్రచారాన్ని వేగవంతం చేసి, జయంతి ఉత్సవాల నాటికి 25 వేల మంది సభ్యులను సమాజంలో చేర్చుకోవాలనే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

# ప్రతి టీకా తరతరాలకు రక్షణ కవచం

### జాతీయ టీకాల అవగాహన మాసం

### డా. బాబు ఎస్. మాదర్కర్ , చీఫ్ నియోనాటాలజిస్ట్,కిమ్స్ కడల్స్ క్లినికల్ డైరెక్టర్, కిమ్స్ కడల్స్, సికింద్రాబాద్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆగస్టు నెలలో జరుపుకునే జాతీయ టీకాల అవగాహన మాసం టీకాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, సమాజమంతా ఒకే స్వరంతో "టీకాలు ప్రాణాలను కాపాడుతాయి" అనే సందేశాన్ని పంచుతుంది. ఇది వ్యక్తిగత రక్షణ మాత్రమే కాకుండా, టీకాలు వేయించుకోలేని శిశువులు, రోగులు, వృద్ధులు వంటి బలహీన వర్గాల రక్షణకు కూడా సహకరిస్తుంది. టీకాల శక్తి %-% ఆరోగ్యానికి అగ్రశ్రేణి కవచం గత శతాబ్దంలో టీకాల వల్ల ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ప్రాణాలు రక్షించబడ్డాయి. టీకా శరీరంలోని రోగనిరోధక వ్యవస్థకు ముందస్తు శిక్షణ ఇస్తుంది. అసలు వైరస్ లేదా బాక్టీరియా రాకముందే ఎలా ఎదుర్కోవాలో నేర్పుతుంది. ఇది చిన్నచిన్న పాథోజెన్ల నిర్జీవ రూపం లేదా వాటి భాగాలను శరీరంలోకి ప్రవేశపెట్టి, ప్రతిరక్షకాలు తయారుచేయమని రోగనిరోధక వ్యవస్థకు సూచిస్తుంది. తరువాత నిజమైన వైరస్ ఎదురైనా, శరీరం వేగంగా ప్రతిస్పందిస్తుంది. ఈ విధానం వలన ఆటలమ్మ, పూర్తిగా నిర్మూలించబడింది, పోలియో దాదాపుగా అంతరించిపోయింది. అలాగే మిజిల్స్, రుబెల్లా, డిఫ్తీరియా వంటి వ్యాధులు గణనీయంగా తగ్గాయి. భారత్‌లో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం తరతరాల పిల్లలను ప్రమాదకర వ్యాధుల నుండి రక్షిస్తోంది. మనకు ఈ వ్యాధులు కనబడకపోవడం, టీకాల అద్భుత ప్రభావానికి నిశ్శబ్ద సాక్ష్యం. హర్డ్ ఇమ్యూనిటీ %-% సమాజ రక్షణ వలయం జనాభాలో అధిక శాతం మంది టీకా వేయించు కుంటే వ్యాధుల వ్యాప్తి ఆగిపోతుంది. ఇది శిశువులు, కీమోథెరపీ తీసుకుంటున్న రోగులు, అలర్జీ ఉన్నవారు వంటి టీకా వేయించు కోలేని వారిని రక్షిస్తుంది. అపోహలకు – సమాధానం : టీకా వల్లే వ్యాధి వస్తుందన్న అపోహ తప్పుబీ టీకా నిర్జీవ/బలహీన రూపంలో మాత్రమే పాథోజెన్‌ను కలిగి ఉంటుంది. టీకా–ఆటిజం సంబంధం లేనిదని అనేక పెద్దస్థాయి అధ్యయనాలు నిర్ధారించాయి. సహజ ఇమ్యూనిటీ కోసం వ్యాధి బారిన పడటం కన్నా, టీకా సురక్షిత మార్గం. భారతదేశ టీకా కార్యక్రమం: మిషన్ ఇంద్రధనుష్ ద్వారా 90% పూర్తి టీకా కవరేజీ లక్ష్యంగా కిమ్స్ కడల్స్ వంటి ఆరోగ్య సంస్థలు కృషి చేస్తున్నాయి. కోవిడ్–19 టీకా కార్యక్రమంలో 200 కోట్ల మోతాదులు పంపిణీ చేయడం ద్వారా భారత ఆరోగ్య వ్యవస్థ సామర్థ్యాన్ని నిరూపించింది. "టీకా వేయించుకోవడం వ్యక్తిగత ఎంపిక మాత్రమే కాదు, సమాజ రక్షణలో మన బాధ్యత. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం టీకా తప్పనిసరి."

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో తెలం గాణ మూవీ టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, డిప్యూటీ స్పీకర్ రాంచంద్రు నాయక్, హీరో శివాజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. సినీ కార్మికుల సమస్యలపై త్వరలోనే కార్మిక శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. మూవీ, టీవీ ఆర్టిస్ట్ యూనియన్ కార్యాలయానికి స్థలం కేటాయింపు విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. కళాకారులకు పెన్షన్ కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చెందాలంటే కళాకారుల పాత్ర అత్యంత కీలకమ న్నారు. డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ..మన సంస్కృతి, నాగరికత, భవిష్యత్తు తారలను అందించాల్సిన బాధ్యత కళాకారులపై ఉందన్నారు. సినీనటి శివాజీ మాట్లాడుతూ.. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించగలరని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ మూవీ టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్ (శుభోదయం సుధాకర్), గౌరవ అధ్యక్షులు పృధ్వి రాజ్, ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రామ్, ప్రధాన కార్యదర్శి బొయిడీ నూకరాజు, కోశాధికారి ఎస్సార్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు పద్మా రేఖ, శ్రీనివాస్ రాథోడ్, ఆర్గనైజ్ సెక్రటరీ కెపి రెడ్డి, జాయింట్ సెక్రటరీస్ రామ్మోహన్, రజిని శ్రీకళ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశ, కమిటీ ఈసీ సభ్యులు, పీవీ ఫెడరేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రచారం మన ఉద్యమంలా సాగాలి

### ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించండి

### ఫిల్మ్ యాక్టర్ , డైలాగ్ కింగ్ సాయి కుమార్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మట్టి గణపతి ప్రచారం ఒక ఉద్యమం లా సాగాలని, ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని ప్రముఖ సినీ యాక్టర్, డైలాగ్ కింగ్ సాయి కుమార్ విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతులని పూజించాలని ప్రచారం లో భాగంగా సామాజిక కార్యకర్తలు, వాసవీసంఘం ప్రతినిధులు మట్టి గణపతి విగ్రహం అందించారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్ఠించాలి. ఇది ఒక మంచి సేవా కార్యక్రమం. అందరూ ఈ ఉద్యమానికి తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ పుట్టా రామకృష్ణ, సూర్య రావు, బుజ్జి, శ్రీనివాస్ రావు, యతి రాజ్, మహేష్ , అయ్యప్ప, మణికంఠ, నవీన్, సాయి, జగన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గణేష్ మట్టి విగ్రహాలను పూజించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం నాడు హెచ్ఎండిఏ సహకారంతో గణేష్ మట్టి విగ్రహాల ను ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఏ. రాజేష్ పంపిణీ చేశారు. ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా హెచ్ఎండిఏ అందించే గణేష్ మట్టి విగ్రహాలను ఈసారి కూడా ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్ జంట నగరాల్లో హెచ్ఎండిఏ మొత్తం లక్ష వరకు గణేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తుంది.ఇందులో భాగంగా జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ లో రెండు వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని జాయింట్ సెక్రటరీ చిలుకూరి హరిప్రసాద్ కోశాధికారి రాజేష్ అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పక్కనపెట్టి మట్టితో చేసిన గణేష్ ప్రతిమలను పూజించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి ఈ విద్యాసాగర్, హెచ్ఎండిఏఈ అశుతోష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మానియా ది సెలూన్‌ను ప్రారంభించిన జబర్దస్త్ వర్షా



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మానియా ది సెలూన్ 79వ ఫ్రాంచైజీని నటి, జబర్దస్త్ వర్షా సోమవారం నాడు కొండాపూర్‌లో ని రాఘవేంద్ర నగర్ లో మానియా సెలూన్స్ కో ఫౌండర్ ఉదయ్ కుమార్ కొనేరు, ఫ్రాంచైజీ భాగస్వామి గౌతమి సూర్య శ్రీపతి, నరేన్ గ్రూప్ చైర్మన్ నరేంద్రనాథ్ చగన్లా కలిసి ప్రారంభించారు. అందం ఆనందాన్ని ఇవ్వడమే కాదు.. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని జబర్దస్త్ వర్షా అన్నారు. ఒకప్పుడు ఎంతో ఖరీదైన బ్యూటీ సేవలు ఇప్పుడు ప్రతి ఒక్కరికి అందుబాటులో వచ్చాయన్నారు. ప్రీమియం సేవలను అందుబాటులో ఉండే ధరల్లో అందించడం మానియా ప్రత్యేకత అన్నారు. ఫ్రాంచైజీ భాగస్వామి గౌతమి సూర్య శ్రీపతి మాట్లాడుతూ, "మానియా సెలూన్‌లో గ్రూమింగ్, హెయిర్‌కట్, కలరింగ్, హెయిర్ ట్రీట్మెంట్స్, హెయిర్‌కేర్, స్కిన్‌కేర్, బాడీ కేర్, మేకప్ వంటి అన్ని రకాల బ్యూటీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఆధునిక మౌలిక సదుపాయాలతో ఈ సెలూన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. మానియా కో ఫౌండర్లు ఉదయ్ కుమార్ కొనేరు, పి.వి.శ్రీనివాస్ మాట్లాడుతూ, "త్వరలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో మానియా బ్రాండ్‌ను మరింత విస్తరించబోతున్నామని, పాన్ ఇండియా స్థాయిలో కొత్త సెలూన్స్ ను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మానియా సెలూన్స్ నిర్వహకులు పి.వి.శ్రీనివాస్, సోమనాథ్ తదితరులు హాజరయ్యారు.

# పర్యావరణ హితానికి మట్టి గణపతిని పూజించండి

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక చవి తి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్ష ణకు మట్టి గణపతులనే ప్రతిష్ఠించి, భక్తి శ్రద్ధ లతో పూజించాలని మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ అన్నా రు. సోమవారం ఆమె సంతోషిమానగర్ కాలనీలోని తన కార్యాలయంలో వివిధ కాల నీల అధ్యక్షులకు, సభ్యులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, మౌలాలి డివిజన్ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలి పారు. మట్టిలో నుంచే వినాయకుడు ఉద్భ వించినట్టు పురాణాలు చెబుతున్నాయన్నా రు. అందుకే అటువంటి మట్టినే వినాయకుని రూపంగా భావించి గణేష్ నవరాత్రి ఉత్సవా లలో పూజించడం ఎంతో పవిత్రమైనదే కాకుండా, ప్రకృతి పరిరక్షణకు దోహద పడు తుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరమన్నారు. అలాంటి వాటిని తగ్గించుకుని ప్రకృతిని కాపాడాలని సూచించారు. ఇది భవిష్యత్ తరాలకు సంర క్షణ కవచంగా మారుతుందన్నారు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే అది మానవాళి మనుగడకు మరింత ప్రమాదకరమని కార్పొరేటర్ హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, ఉపాధ్యక్షుడు మల్లా రెడ్డి, సంతోష్ కుమార్, ఇబ్రహీం, విగ్నే శ్వరనగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్ నేత, సుధానగర్ కాలనీ అధ్యక్షుడు సత్యనారాయ ణ, సంతోషిమాతనగర్ కాలనీ సెక్రటరీ గోపీ నాథ్, గీతానగర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వినాయక చవితి సమీపిస్తున్నా...రోడ్లపై గుంతలు పూడ్చలేరా...?

## మట్టి వినాయకుల పంపిణిలో జాప్యమేలా : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గణేష్ నవ రాత్రి ఉత్సవాలు సమీపిస్తున్నా ఇంత వరకూ రోడ్లపై గుంతలు పూడ్చలేదని, ఇకనైనా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సోమవారం ఆయన, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డీసీ జకియా సుల్తానా అధ్య క్షతన నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం లో పాల్గొని, వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. మల్కాజిగిరి సర్కి ల్ పరిధిలో అనేక చోట్ల రోడ్ల పై గుంతలు పూడ్చ లేదని, వెంటనే పూడ్చాలని, వాటర్ వర్క్స్ తో సమన్వయము చేసుకొని రోడ్ల పై డ్రైనేజీ సీల్ట్ లను శుభ్రం చేయించాలని ఆయన అధికారులను కోరారు. అనేక చోట్ల పారిశుధ్యం ఇంకా పూర్తి స్థాయిలో కొనసాగ టం లేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక పార్కులకు నిర్వహణ కోసం కాలనీ సంఘాలకు, జిహెచ్ఎంసి డబ్బులు ఇస్తున్నా, ఆచరణలో మాత్రం వారు ఆ డబ్బును ఖర్చు చేయటం లేదని వాటిపై నియంత్రణ చేపట్టాలని ఆయన కోరారు. ముఖ్యంగా మట్టి గణపతుల పంపిణి చాలా ఆలస్యంగా చేస్తున్నారని, పండుగ తర్వాత పంపిణి చేస్తారా అని శ్రవణ్ నిలదీశారు. దీనికి స్పందించిన డిప్యూటీ కమిషనర్ జకి యా సుల్తానా, వాటర్ వర్క్స్ మేనేజర్ కు ఫోన్ చేశారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరి ష్కరించుందుకు తన కార్యాలయానికి రావాలని ఆమె కోరారు.

# కృత్రిమ మేధస్సు యంత్ర అభ్యాసంలో ప్రపంచ ప్రగతి ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: మహీంద్రా యూనివర్సిటీలో నిర్వహించిన లికంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్‌లో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ఐదవ అంతర్జాతీయ సదస్సు 2025 లో అకాడెమియా ఇండస్ట్రీలోని ప్రముఖ నిపుణులు ఒకే వేదికపై సమావేశమై, డీప్ లెర్నింగ్, సీక్వెన్స్ మోడలింగ్, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్‌లోని సాధారణ అంశాలపై కొత్త ఆవిష్కరణలను చర్చించారు. ప్రధాన అతిథి, మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) మాజీ ఛైర్మన్ %ఈ% మేనేజింగ్ డైరెక్టర్ డా. సంజయ్ కుమార్ ఝా, మాట్లాడుతూ భారతదేశం రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో స్వావలంబన సాధించాలంటే, మెటీరియల్స్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కలయికలోనే ఆవిష్కరణలు జరగాలి. కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ కారణంగా పదార్థాల అభివృద్ధి చక్రాన్ని దశాబ్దాల నుండి కేవలం కొన్ని సంవత్సరాలకు కుదించవచ్చు. అతిథి గౌరవనీయులు మిస్టర్ విశాల్ శర్మ, ప్రెసిడెంట్, డెలాయిట్ కన్సల్టింగ్ యు ఎస్ ఎ (ఇండియా) మాట్లాడుతూ %-% "కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ యొక్క సంపూర్ణ సామర్థ్యాన్ని సహకారం ద్వారానే వినియోగించుకోవచ్చు. అకాడెమియా పరిశోధన, ప్రతిభను అందిస్తే, ఇండస్ట్రీ ఆవిష్కరణలను విస్తృత స్థాయిలో అమలు చేస్తుంది.




# వోక్సెన్ సి ఎక్స్ ఓ వాంటేజ్ 2025 గ్లోబల్ లీడర్లతో నూతన మార్గదర్శకత్వంపై చర్చ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : గ్లోబల్ లీడర్‌షిప్ కాన్క్లేవ్ మొదటి ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వోల్వో, మింత్రా, ఒప్పో, పబ్లిసిస్ సేపియంట్, షాపూర్జీ %ఈ% పల్లోంజీ, ట్రిమోంట్, నార్దర్న్ ట్రస్ట్ కార్పొరేషన్ వంటి ప్రముఖ సంస్థల సి ఎక్స్ ఓ లు ఒక్క వేదికపై చేరుకుని, డిజిటల్, ఆవిష్కరణ, సాంకేతికత, స్థిరత్వం మరియు నాయకత్వం గురించి విలువైన చర్చలు చేశారు. ఈ కాన్క్లేవ్ లో మూడు ముఖ్యమైన ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి. 'ఏఐ డబుల్-ఎడ్జ్ స్వోర్డ్', 'ది గ్రీన్ కోడ్ డిలేమా' మరియు 'ఏఐ కో-పైలట్, నాట్ రీప్లేస్మెంట్' అనే అంశాలపై ప్యానెల్ సభ్యులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా వోక్సెన్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రపంచ నాయకులతో ప్రత్యక్ష పరస్పరసంబంధం, సానుభూతి మరియు ప్రేరణ పొందే అవకాసం అందించింది. వోల్వో, మింత్రా, ఒప్పో, పబ్లిసిస్ సేపియంట్, షాపూర్జీ, పల్లోంజీ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకుంటూ, భవిష్యత్తులో వ్యాపారాలకు సాంకేతికత, ఆవిష్కరణ, మరియు నాయకత్వం ముఖ్యమైనవిగా మారనున్నాయని తెలిపారు. అజీజ్ తయ్యబా మాట్లాడుతూ, "ప్రస్తుత ఆర్థికత మరియు సాంకేతికత ద్వారా వ్యాపారాలు నిరంతర రీ-స్కిల్లింగ్ మరియు రీ-ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం ఉంది," అన్నారు. మున్వార్ ఖాన్, "సృజనాత్మకత వ్యాపార భాషలో అనువదించుకోవడం కీలకం," అని చెప్పారు. అలోక్ కుమార్ మాట్లాడుతూ, " ఏఐ వినియోగదారుని అర్థం చేసుకోవడంలో సహాయపడగలదు, కానీ నిజమైన అనుసంధానం మానవుడి దగ్గరే ఉంటుంది," అని తెలిపారు. ఈ సందర్భంగా వోక్సెన్ విశ్వవిద్యాలయం సీఈఓ విశాల్ ఖుర్మా మాట్లాడుతూ, " సి ఎక్స్ ఓ వాంటేజ్ కార్యక్రమం విద్యార్థుల విజయాన్ని పటిష్టం చేసే దిశగా రూపొందించబడింది. ఈ వేదిక ద్వారా విద్యార్థులు ప్రపంచ నాయకులతో ప్రత్యక్షంగా మాట్లాడి, తమ భవిష్యత్తును నడిపించేందుకు సిద్ధంగా ఉంటారు," అన్నారు. ఈ కార్యక్రమం వేదనా, అభివృద్ధి, ఆవిష్కరణ మరియు స్థిరత్వం వంటి కీలక అంశాలను ప్రతిబింబిస్తూ, విద్యార్థులను ఒక స్థిరమైన, ఉన్నతమైన భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసింది.

# కేటీఆర్‌తో మర్యాద పూర్వక కలియక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను సోమవారం మౌలాలి డివిజన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్య దర్శి అమీనుద్దీన్, మౌలాలి డివిజన్ కార్య దర్శి గౌలీకర్ దినేష్ కుమార్ తదితరులు కేటీఆర్ ను కలిశారు. ఇటీవల మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనారో గ్యంతో బాధపడుతుండటంతో తాము పరా మర్శించడానికి వెళ్ళినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## నెక్స్ట్రా బై ఎయిర్టెల్ సస్టైనబిలిటీ రిపోర్ట్ విడుదల

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతి ఎయిర్టెల్ అనుబంధ సంస్థ నెక్స్ట్రా డేటా లిమిటెడ్ ఆర్థిక సంవత్సరం 2024-25కి సంబంధించిన సస్టైనబిలిటీ రిపోర్ట్ ను మంగళవారం విడుదల చేసింది. ఈ నివేదికలో నెక్స్ట్రా పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమగ్రత, పారదర్శక పాలనలో సాధించిన పురోగతిని వివరించింది. గత ఏడాదితో పోలిస్తే 15 శాతం అధిక ఎమిషన్ తగ్గింపుతో 1,88,507 టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గించామని కంపెనీ వెల్లడించింది. అలాగే డేటా సెంటర్లలో వినియోగించిన విద్యుత్‌లో 49 శాతం పునరుత్పత్తి శక్తి వనరుల నుంచే వినియోగించామని నివేదికలో పేర్కొంది. నెక్స్ట్రా సీఈఓ ఆశిష్ అరోరా మాట్లాడుతూ, సస్టైనబిలిటీ మా వ్యాపార విధానంలో ప్రధాన భాగం. దేశంలో రే100 గ్లోబల్ ఇనిషియేటివ్‌లో చేరిన తొలి డేటా సెంటర్‌గా, 100% రిన్యూవబుల్ ఎనర్జీ వినియోగానికి కట్టుబడి ఉన్న 14వ భారతీయ సంస్థగా మేము నిలిచాం" అని అన్నారు. 2024-25లో నెక్స్ట్రా 4.82 లక్షల రిన్యూవబుల్ ఎనర్జీ వినియోగానికి ఒప్పందం చేసుకోవడంతో పాటు, %ూఖజు%లో 10 శాతం తగ్గింపును సాధించింది. ఉద్యోగుల నమ్మకం పెంపొందిస్తూ 85/100 ఎంగేజ్మెంట్ స్కోర్ సాధించింది. అదనంగా, 99% సరఫరాదారులు దేశీయులే అని నిర్ధారించగా, వ్యూహాత్మక సరఫరాదారులలో 98% %జూ+% అంచనాలు పూర్తి చేసింది. నిర్మాణ పనుల్లో 6.15 మిలియన్ల సురక్షిత వ్యక్తిగంటలు నమోదు చేసింది.

# మెడికవర్ క్లినిక్స్ ప్రారంభం

## ఆధునిక సూపర్ స్పెషాలిటీ సేవలతో ప్రజలకు మరింత చేరువ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పిటల్స్ తమ కొత్త మెడికవర్ క్లినిక్స్‌ను ఏఎస్ రావు నగర్, హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్, కార్పొరేటర్ సింగిరెడ్డి సిరిషా, బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి విచ్చేశారు. ఈ క్లినిక్‌లో కార్డియాలజీ, ఇంటర్నల్ మెడిసిన్, న్యూరాలజీ ,పల్మనాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ, "ఏఎస్ రావు నగర్‌లో మెడికవర్ క్లినిక్స్ ప్రారంభం చాలా సంతోషకరమైన విషయం. స్థానిక ప్రజలకు సమీపంలోనే నిపుణుల వైద్య సేవలు అందించడానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. మెడికవర్ ఎల్లప్పుడూ అగ్రశ్రేణి ఆరోగ్య సేవలు అందించడంలో ముందంజలో ఉంది" అన్నారు. సింగిరెడ్డి సిరిషా అన్నారు. మన ప్రాంతంలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉండటం చాలా అవసరం. ఏఎస్ రావు నగర్‌లో మెడికవర్ క్లినిక్స్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. ఇది వేల కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుంది" అన్నారు. సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "మెడికవర్ ఆసుపత్రులు ఇప్పటికే ప్రజల్లో విశ్వాసాన్ని పొందాయి. ఈ కొత్త క్లినిక్ ద్వారా ఏఎస్ రావు నగర్ మరియు సమీప కాలనీల ప్రజలు సమీపంలోనే నిపుణుల సేవలు పొందగలరు. ఇది అభినందనీయం అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చీఫ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ డెగ్లూర్కర్ మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, రోగి స్నేహ పూర్వకంగా చేయడం మా దృష్టి. ఈ కొత్త క్లినిక్ ప్రారంభం మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. ఏఎస్ రావు నగర్‌లో ప్రారంభమైన ఈ కొత్త క్లినిక్, హైదరాబాద్‌లో కమ్యూనిటీ హెల్త్ కేర్‌ను బలోపేతం చేసే దిశగా మరో ముందడుగుగా నిలుస్తోంది.

# తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ సమావేశం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ వెనుకబడిన తరగతుల (బీసీ) కమిషన్ ఆధ్వర్యంలో సోమవారం హరిత ప్లాజాలోని మంజీర హాల్‌లో రాష్ట్ర సెక్రటేరియట్ విభాగాల కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న బీసీ సిబ్బంది వివరాలను సెప్టెంబర్ 15వ తేదీలోపు కమిషన్‌కు సమర్పించాలని కమిషన్ ఆదేశించింది. సమావేశానికి ముందుగా కమిషన్ మెంబర్ సెక్రటరీ శ్రీమతి బాల మాయ దేవి స్వాగతం పలికారు. అనంతరం కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ బీసీ కమిషన్ ఒక చట్టబద్ధమైన సంస్థ అని, బీసీల రిజర్వేషన్ అమలులో లోటుపాట్లపై పర్యవేక్షించి, తగిన సిఫార్సులు చేయడమే తన ప్రధాన బాధ్యత అని తెలిపారు. 2024 నవంబర్, డిసెంబర్‌లో కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించినప్పుడు చిన్న కులాలకు అవకాశాలు అందడంలేదని, పెద్ద కులాలకే రిజర్వేషన్ ప్రయోజనాలు ఎక్కువగా చేరుతున్నాయని ఫిర్యాదులు అందాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల బీసీల జాబితాను పునర్వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నిరంజన్ స్పష్టం చేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టులో కొన్ని బీసీ కులాల అంశాలు విచారణలో ఉన్నాయని, వాటిపై అభిప్రాయం తెలపమని కోర్టు ఆదేశించిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని శాఖల్లో పనిచేస్తున్న బీసీ సిబ్బంది వివరాలు తప్పనిసరిగా సేకరించాల్సి వస్తోందని వివరించారు. కమిషన్ ఇప్పటికే ఆరు నెలల క్రితం అన్ని శాఖల కార్యదర్శులకు లేఖ రాసినా ఆశించిన స్థాయిలో సమాచారం రాలేదని, అందువల్ల ఈరోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 31 నాటికి సిబ్బంది వివరాలు కమిషన్‌కు తప్పనిసరిగా అందజేయాలని కూడా ఆయన సూచించారు. సమావేశానికి గైర్‌హాజరైన శాఖల కార్యదర్శులపై కమిషన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మెంబర్ సెక్రటరీ బాల మాయ దేవి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి పాల్గొన్నారు. సమావేశంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్త (ఐపీఎస్), రవాణా రోడ్లు, భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ (ఐఏఎస్), దేవాదాయ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ (ఐఏఎస్), ప్రణాళిక, సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ (ఐఏఎస్), వ్యవసాయ సహకార, జీఏడీ శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు (ఐఏఎస్), బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్ (ఐఏఎస్), మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ (ఐఏఎస్) తదితరులు పాల్గొని సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

### పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### వైఆర్‌పి ఫౌండేషన్ నిర్వాహకులు వాసుదేవ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యం లో కర్మన్ ఘాట్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో మట్టి వినాయకుని భక్తులకు పంపిణీ చేసిన ఫౌండేషన్ నిర్వాహకులు. వై ఆర్ పి ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవి ప్రసాద్ సహకారం తో గత ఎనిమిది సంవత్సరాలుగా మట్టి వినాయకుని పంపిణీ చేస్తున్నామని ఫౌండేషన్ ఆధ్వర్యం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ నిర్వాహకులు వాసుదేవ రెడ్డి తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లను వాడకుండా జనుము తో తయారు చేసిన సంచులలో మట్టి వినాయకుని పంపిణీ చేస్తున్నామని వాసుదేవ రెడ్డి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మట్టి వినాయకులనే పూజించాలని కోరారు.
20వేల మట్టి వినాయకులను భక్తులకు అందజేయడం మే లక్ష్యంగా పెట్టుకున్నామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన ఇంజనీరింగ్ కాన్ క్లేవ్ 2025

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల్లో ఇంజనీరింగ్ కాన్ క్లేవ్ 2025, సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అబిడ్స్ , కళాశాలలో రెండు వారాలపాటు జరిగే ఈ సమావేశాలలో విద్యార్థులు అధ్యాపకులు మరియు రీసెర్చ్ స్కాలర్లు పాల్గొంటారు. "ఇంజనీరింగ్ భవిష్యత్తును తిరిగి ఆలోచించాలి" అనే అంశంపై ఈ సమావేశాలు నిర్వహించబడతాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి డా. పి ఆర్ అనిషా గారు (స్టాన్లీ స్టూడెంట్ బ్రాంచ్ ఫ్యాకల్టీ స్పాన్సర్, ఏ సీఎం- డబ్ల్యూ) అధ్యక్షత వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎనర్జీ) నవీన్ మిట్టల్, ఐఏఎస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యారంగాన్ని ఆధునీకరించడము ఎంతో అవసరమని చెప్పారు. దీని వలన అనేక ఉపాధి అవకాశాలు కలగడమే కాకుండా, పెరిగిపోతున్న అవసరాలు కూడా నెరవేరుతాయని చెప్పారు. శాస్త్ర సాంకేతిక రంగాలలోని అభివృద్ధి వలననే సమాజము ముందుకు వెళుతుందని అభిప్రాయపడ్డారు.మరొక వక్త బాల ప్రసాద్ (ప్రిన్సిపల్ కన్సల్టెంట్ మరియు చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, టిసిఎస్) మాట్లాడుతూ కృత్రిమ మేధ నేడు అన్ని రంగాల పైన తనదైన శైలిలో ప్రభావం చూపుతోందని చెప్పారు. డా. మాణిక్ గుప్తా (అసోసియేట్ ప్రొఫెసర్ బిట్స్ పిలాని, హైదరాబాద్) మాట్లాడుతూ




వాతావరణం లో జరుగుతున్న మార్పులు మరియు కాలుష్యము తదితర సమస్యలను ఇంజనీరింగ్ సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం కనుగొనాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. బి ఎల్ రాజు మాట్లాడుతూ, రెండు వారాల పాటు జరిగే ఈ సమావేశాలలో సాంకేతికపరమైన చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణ మొదలగు అంశాలు ఉంటాయని ఈ కార్యక్రమము పూర్తిగా జ్ఞానాన్ని పంచుకొని పరస్పరం సహకరించుకోవడానికి ఒక వేదికగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కే కృష్ణారావు గ, మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎల్ రాజుగా, ప్రొ ఏ వినయ్ బాబు , డైరెక్టర్ డాక్టర్ వి. అనురాధ , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

### -కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్అన్నారు. సోమవారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై డివిజన్ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి వార్డ్ ఇంచార్జ్ డాక్టర్ మల్లికార్జున్ మరియు సిబ్బంది, బిఆర్ఎస్ పాఈర్ట సీనియర్ నాయకులు యువకులు మహిళాలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలి

### కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీఒక్కరు మట్టి గణేష్ ప్రతిమలు వినియోగించాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ వార్డ్ కార్యాలయం మట్టి వినాయక విగ్రహాలను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. పర్యావరణ హితంగా గణేశ్ నవరాత్రులను జరుపుకోవాలని, మట్టి వినాయకులను వినియోగించి ప్రకృతిని కాపాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, కుమార్ ,తీగల కృష్ణారావు, ఎంజాల యాదగిరి, మురళీమోహన్, జగదీష్ గౌడ్,



రవీందర్రావు,సంతోష్, హరీష్, పాల్గొన్నారు.

## బీసీ సమాజ హితం బీపీ మండల్ చేసిన పోరాటాలు అందరికి స్ఫూర్తిదాయకం సతీష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బీసీ కమిషన్ చైర్మన్‌గా బీసీ సమాజ హితం కోసం పోరాటం చేసిన బీపీ మండల్ మహానీయుడని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ కొనియాడారు. బీపి మండల్ 107వ జయంతి సందర్భంగా హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీపీ మండల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ దేశంలో అత్యధికులుగా ఉన్న బీసీ సమాజ హితం బీపీ మండల్ చేసిన పోరాటాలు అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బీపీ మండల్ ఈ దేశంలో ఉన్నటువంటి ఓబీసీల కోసం మండల కమిషన్ తెచ్చిన ఘనత బీపీ మండల కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు, జేఆర్ విధాత, గుజ్జ రమేష్ నాయకులు యంజాల పద్మయ్య, గంధం నాగేశ్వరరావు, ఆకుల సత్యనారాయణ, కర్ర వెంకటేశ్వర్లు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గోనే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేను మట్టి గణపతిని పూజిస్తా - మీరు మట్టి గణపతిని పూజించండి : ఫిల్మ్ యాక్టర్ జెమిని సురేష్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నేను మట్టి గణపతిని పూజిస్తా అని, ఈ గణపతి ఉత్సవం నుంచి ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని ప్రముఖ సినీ యాక్టర్ జెమిని సురేష్ పిలుపునిచ్చారు, శ్రీ కృష్ణ నగర్ శ్రీ వాసవి యువజన సేవా సంఘం ఆధ్వర్యం మట్టి గణపతులని పూజించాలని ప్రచారం లో భాగంగా సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ ఆధ్వర్యం లో సంస్థ ప్రతినిధులు మట్టి గణపతి విగ్రహం అందించారు. వెంటనే విగ్రహం ని చూసి తలపై పెట్టుకుని ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించాలని పిలుపునిచ్చారు. యువకులు చేస్తున్న ఈ కార్యక్రమం పట్ల అభినందనలు తెలియజేశారు. ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా జరగాలని, పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ఒక మంచి పరిణామం" అన్నారు. కార్యక్రమం లో పుట్టా రామకృష్ణ, సూర్య రావు, బుజ్జి, శ్రీనివాస్ రావు, మహేష్, అయ్యప్ప, మణికంఠ, కిరణ్, సాయి, అనిల్, జగన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో రేవ్ పార్టీ భగ్నం చేసిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన మాదాపూర్ డీసీపీ వినీత్



మాదాపూర్,మేజర్ న్యూస్ : నగరంలో మరోసారి రేవ్ పార్టీ బస్టింగ్ జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈగల్ టీమ్, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి డ్రగ్స్ వాడుతున్న పలువురిని పట్టుకున్నారు. మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించిన వివరాల ప్రకారం, గచ్చిబౌలి ఈగల్ టీమ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్‌లో జరుగుతున్న రేవ్ పార్టీపై దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురిని అదుపులోకి తీసుకొని పెద్ద ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన వారిలో క్లౌడ్ కిచెన్ యజమాని తేజ, పౌల్ట్రీ వ్యాపారి విక్రమ్, ఐటీ ఉద్యోగులు నీలిమ, భార్గవ్, వైన్ షాప్ వ్యాపారి డ్రగ్స్ వినియోగదారుడు పురుషోత్తం రెడ్డి, అలాగే ట్రాన్స్‌పోర్టర్ చందన్ ఉన్నారు. వీరి వద్ద నుంచి పోలీసులు 20 గ్రాముల కొకైన్, 8 ఎక్స్టసీ గుళికలు, 3 గ్రాముల %వీణహీూ% స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన డ్రగ్ సరఫరాదారు రాహుల్ అలియాస్ సోను, డిప్యూటీ తహసీల్దార్ మణిదీప్ పరారీలో ఉన్నారు. విచారణలో రాహుల్‌కు నైజీరియన్ డ్రగ్ సరఫరాదారు మైక్ లింకులు ఉన్నట్లు తేలింది. చందన్ అనే ట్రాన్స్‌పోర్టర్ ద్వారా రాహుల్ నుండి డ్రగ్స్ తెచ్చి తేజ, విక్రమ్, నీలిమలకు సరఫరా చేసినట్లు పోలీసులు వెల్లడించారు.తేజ, విక్రమ్, నీలిమ ముగ్గురూ కలిసి గోవా, రాజమండ్రిలో రేవ్ పార్టీలు నిర్వహించేవారని, ముఖ్యంగా మణిదీప్ రాజమండ్రిలో తన సొంత ఫామ్ హౌస్‌లో తరచూ పార్టీలను ఏర్పాటు చేసేవాడని తెలిసింది. గోవాలో కూడా ఈ బృందం పలు పార్టీలను నిర్వహించింది. నీలిమ, తేజ, విక్రమ్‌లకు డ్రగ్స్ అలవాటు చేయడంలో మణిదీప్ కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. క్లౌడ్ కిచెన్ వ్యాపారంలో నష్టాలు వచ్చిన తర్వాత తేజ రేవ్ పార్టీలే ప్రధాన ఆదాయ మార్గంగా ఎంచుకున్నాడు. ఈ బృందం గోవా నుండి డ్రగ్స్‌ను "బ్లూటో థియాన్" ఇంజెక్షన్ కవర్లో దాచుకుని తెచ్చినట్లు విచారణలో బయటపడింది. ఇక విక్రమ్, మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు సన్నిహితుడు కావడం కూడా ఈ కేసులో మరో ఆసక్తికర అంశంగా వెలుగుచూసింది.

## యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించాలి : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుని ఆర్థిక పరిపుష్టి సాధించి ఆ రంగంలో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ లో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన లైఫ్ సెల్ డయాగ్నస్టిక్ – ఆద్య శ్రీ శాంపిల్ కలెక్షన్ సెంటర్ ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నిర్వాహకులు మహేందర్ నాయక్, లోహిత్ బెల్లంకొండ, సతీష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు మాజీ డిప్యూటీ మేయర్, నాయకులను, కాలనీ అసోసియేషన్ సభ్యులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్– ప్రెసిడెంట్ పవన్, నర్సింహా నాయక్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, 191 మహిళా అధ్యక్షురాలు శోభరణి, మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు మల్లారెడ్డి, పూర్ణ, మధు, తిరుపతి, మల్లేష్, మాధవరావు, మాధవ్, రవీందర్ రెడ్డి, ప్రదీప్, బాలకోటయ్య ప్రభాకరాచారి, శంభో, జితేందర్, రామ్ పరమేష్, ఆనంద్ బెహరా, స్వామి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

- గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే
- కోటి రూపాయల నగదు మరియు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ మేజర్ న్యూస్ : రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ వారు కోరడం జరిగింది. గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో 5 గురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు.మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ సహాయం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలవడం జరిగింది.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాల పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా , గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు ముదారపు రాకేష్ కుమార్, పున్న సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్,రవిశంకర్ గుప్త,బి కిరణ్ కుమార్, నవీన్ యాదవ్,రచ్చ నరేష్, సాయి చాణక్య రెడ్డి,సాయి యాదవ్,దీన్ దయాల్ రెడ్డి, సురేందర్, ప్రవీణ, సూపర్వైజర్ సోమేష్, రాజకుమార్,సందీప్, తదితరులు పాల్గొన్నారు

## నవరాత్రుల్లో మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా

### పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:వినాయక నవరాత్రులతో పాటు దసరా శరన్నవరాత్రుల్లో ఏర్పాటు చేసే మండపాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా చేయనుందని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఈ విషయమై ఆమె సోమవారం మాట్లాడుతూ మండప నిర్వాహకులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.నిర్వాహకులు కూడా మండప ఏర్పాటుకు పొందడం ద్వారా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా అగ్ని, విద్యుత్ ప్రమాదాల వంటివి జరగకుండా తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.వీలైనంత వరకు మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టాపించాలని విన్నవించారు.అదే విధంగా శాస్త్రోక్తంగా పూజాధికాలను నిర్వహించాలన్నారు. మండపాల వద్ద కేవలం భక్తి గీతాలను పెట్టాలన్నారు.ఆధ్యాత్మికతను పెంపొందించే, సంప్రదాయాలు,ఆచార వ్యవహారాల గొప్పతనాన్ని చాటి చెప్పే కార్యక్రమాలను నిర్వహించి పండుగ పవిత్రతను కాపాడాలన్నారు.పండుగను అపహాస్యం చేసేలా వ్యవహరించి అభాసుపాలు కావొద్దన్నారు.పోలీసు శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు.అనంత చతుర్దశి రోజు నిమజ్జన రద్దీని నివారించేందుకు చిన్న మండపాల వారు సహకరించాలన్నారు.అందుకోసం 3, 5, 7 రోజుల్లో వినాయక ప్రతిమ నిమజ్జనానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. మిలాద్ ఉన్ నబీ నేపథ్యంలో మతసామరస్యాన్ని కాపాడేలా ఇరు వర్గాల వారు వ్యవహరించాలని స్పష్టం చేశారు.నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకొని గజాననుడి ఆశీర్వాదం పొందుదామని ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

## మహనీయుడు జయశంకర్!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వేదాస్ ఆధ్వర్యంలో టీచర్స్ కు అవార్డులు ఇచ్చారు.బీసీ సంఘాల జే ఏ సీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ తెలంగాణ కోసం 60 సంవత్సరాలు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ ఆయన పేరు మీద 101 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ ఇవ్వడం చాలా సంతోషదాయకం అన్నారు. 33 జిల్లాల నుండి వచ్చిన ఉపాధ్యాయ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వచ్చే జయంతి కి ప్రభుత్వం అధికారికంగా జరిగేలా ముఖ్యమంత్రి చే ఒప్పించి విజయం సాధిస్తామన్నారు. ప్రభుత్వం తరఫున మరియు ఆయన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంకు బండ్ మీద ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి కిచెబుతామని కుందారం గణేష్ అన్నారు జయశంకర్ పేరు మీద ఆయన జన్మదిన ఆగస్టు 6వ తేదీన ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మరియు జై శంకర్ గారు జాతిపితగా జీవొ తీయాలని కోరారు పై విషయాలన్నీ ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తారని కుందారం గణేష్ చారి తెలియజేశారు

సూర్య

www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు

9494662279 / 7382070613

నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సామాజిక సేవే లక్ష్యం – అమ్మ చూపిన బాటే ఆదర్శం

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంగా మదర్ తెరిసా ఛారిటబుల్ సొసైటీ

## ఆపదలో ఉన్న వారికి రక్తం అందిస్తు – కష్టాల్లో ఉన్న వారికి సహాయకుడుగా సొసైటీ చైర్మన్ చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమానవ సేవే మాధవ సేవ అంటు జీవితమంతా సేవకే అంకితం చేసిన మదర్ తెరిస్సా స్ఫూర్తితో సమాజ హితం కోసం తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతు ప్రజల మన్ననలు పొందుతున్నారు మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్. సాధారణమైన జీవితం గడుపుతు సమాజానికి సేవ అందించిన మదర్ తెరిస్సా చూపిన బాటే అదర్శం అంటు తన కుటుంబ సభ్యులతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు శంకర్. కొందరు మిత్రులతో కలిసి గత 2009లో మదర్ తెరిస్సా ఛారిటబల్ సొసైటీ ఏర్పాటు చేసిన శంకర్ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు నేడు రక్తం అందక ఆపదలో ఉన్న వారికి రక్తం అందిస్తు ఆపన్న హస్తంగా మారాడు. ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్రెడ్డినగర్, వనస్థలిపురం ప్రాంతాలలో విరివిగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసిన ర క్త నిల్వలు పెంచుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉండి తమ గ్రూప్ రక్తం అందని వారు సామాజిక సేవకుడు శంకర్ గురించి తెలుసుకొని ఫోన్లో సంప్రదిస్తే తక్షణమే స్పందించే శంకర్ అవసరమైన బ్లడ్ గ్రూప్కు సంబందించిన వారిని గుర్తించి వారి ద్వారా బాదితులకు రక్తం అందించి ప్రాణదాతగా నిలుస్తున్నాడు. రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహించే శంకర్ విధ్యార్థులకు పుస్తకాలు పంపిణీ, వృద్దులు, అనాధలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. కర్నూల్ వరదల సమయంలో ఎంతో మందికి గ్రాసరి, బట్టలు సర్వీస్ చేయడం జరిగింది. స్వైన్ ఫ్లూ సమయంలో వేయి మందికి పైగా ఉచితంగా మందులు పంఫిణీ చేయడం, కరోనా సమయంలో మనిషి బయటకు రావడానికి భయపడే వేళ తాను ధైర్యంగా కరోనా




నిబంధనలు పాటిస్తు పది వేల మందికి టీకాలు వేయించడం, వందల మందికి కరోనా కిట్స్ పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టి ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం చేపూరి శంకర్ అంటు పేరు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలో చేపూరి శంకర్ సేవలను గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలు, పలువురు ప్రముఖులు ఆయనకు పలు రకాల అవార్డులు, రివార్డులతో పాటు పురస్కారాలు అందజేశారు. బారత ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ద్వారా సేవా పురస్కారం అందుకున్నారు చేపూరి శంకర్. భారతదేశంలో రోజుకు 12 వేల మంది తలసేమియా రోగులు మరణిస్తున్నారని వారి మరణాలను అరికట్టడానికి రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నానని, ఈక్రమంలో తాను ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాల్లో 250 కి పైగా యువకులు రక్త దానం చేశారని, 6 వేల యూనిట్లరక్తం తలసేమియా బాధితులకు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా చేపూరి శంకర్ తెలిపారు. సమాజ హితం కోరుతు తాము నిర్వహించే కార్యక్రమాలకు సహకారం అందిస్తే రెగ్యులర్గా క్యాంపులు నిర్వహించి తద్వారా తమ సేవలను మరింత ముందుకు తీసుకువెళతామని శంకర్ తెలిపారు. తమ సహకారం కోరే వారు, తమకు సహకరించే వారు 9885123131ఫోన్ నెంబర్లో సంప్రదించాలని ఈ సందర్భంగా చేపూరి శంకర్ విజ్ఞప్తి చేశారు.

# ఓట్లు చోరీతోనే బీజేపీ హ్యాట్రిక్ విజయం: పోతుల వినోద్ యాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఓట్లు చోరి చేసి కేంద్రంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో అధికారం కైవసం చేసుకుందని కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆరోపించారు. సోమవారం మౌలాలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోరీ విషయమై వినూత రీతిలో డిజి టల్ డిస్ ప్లే ప్రదర్శనతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్య క్షుడు మహేష్ కుమార్ గౌడ్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వివిధ రాష్ట్రాలలో ఓట్లు చోరీతో బీజేపీ, ప్రజాస్వామ్యాన్ని అప హస్యం చేసిందని ఆయన విమర్శించారు. ఓట్లు చోరీతో బీజేపీ మూడోసారి కేంద్రంలో ఏ విధంగా అధికారంలోకి వచ్చిందో వాడ వాడ లా తిరిగి ఈ డిస్ ప్లే ద్వారా ప్రజలకు అవగా హన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఓటు చోరి చేసి బీజేపీ దేశంలో మరో మారు అధికారంలో కొనసాగుతోందని, ఇది ప్రజలకు తెలియజేయడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తూ పోరాడుతున్నారన్నారు. ఆయనకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి 140 డివిజన్ ప్రెసిడెంట్ సంపత్ గౌడ్, మౌలాలి సీనియర్ నాయకులు గున్నాల అరుణ్ గౌడ్, హమీద్, మైముదా బేగం, భాగ్యారాణి, ఫారుక్, షకీల్, పాండురంగాచారి, మల్లేష్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈరోజు మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గారు ఓటు చోరీ కోసం పోరాడుతుందో దానికి మద్దతు తెలుపుతూ 138లి డివిజన్ సాయంత్రం 8 గంటలకు మరి మౌలాలి చౌరస్తా భరత్ నగర్ చౌరస్తాలో కూడా ఈ ప్రోగ్రాం ఉంటుంది ప్రతి ఒక్కరు రావలసిందిగా కోరుతున్నాం

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి పూడి మహాలక్ష్మయ్య



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్,ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్య(లక్ష్మణ్)ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు దక్కించుకున్నారు.కరోనా సమయంలో వైరస్ వ్యాప్తి,జాగ్రత్తలపై అవగాహన కల్పించే పాటలను రాసి,కంపోజ్ చేసి ఆయన మంచి గుర్తింపు పొందారు.తాజాగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో ఆయనకు చోటు లభించడం ద్వారా ఆయన ప్రతిభకు మరోసారి గుర్తింపు లభించింది.ఈ విషయాన్ని సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ ఒక ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య డైట్ ఫౌండర్ మహాలక్ష్మయ్య,డాక్టర్ వెంకటకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. అందులో భాగంగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 170 దేశాల్లో ఏటా జనవరిలో ఈ పుస్తకాన్ని ప్రచురిస్తుంటుందన్నారు.2010లో స్థాపించబడిన ఈ సంస్థ ద్వారా భారతదేశంలోఎంతోమంది ప్రముఖులకు అవార్డులు అందించామని ఆయన తెలిపారు.ఈ సంస్థకు భారతదేశంలో 64 బ్రాంచ్లు ఉన్నాయని,గతంలో రజనీకాంత్, అమితాబ్ బచ్చన్,ఎస్పీ బాలు,దాసరి నారాయణరావు వంటి ప్రముఖులకు అవార్డులు ఇచ్చామని పేర్కొన్నారు.ఇప్పుడు ఈ గొప్ప గౌరవం తెలుగు వారైన ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్యకు లభించడం సంతోషంగా ఉందని అన్నారు.దాదాపు 90 వేల 600 మందికి ఆరోగ్య డైట్ ద్వారా షుగర్,పీసీఓడీ వంటి వివిధ రకాల అనారోగ్యాల నుంచి మహాలక్ష్మయ్య ఉపశమనం కలిగించారన్నారు.ఆర్థిక స్తోమత లేని వారికి కూడా చికిత్స అందించారని నరేందర్ గౌడ్ ప్రశంసించారు.ఆయన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు కల్పించామని వివరించారు.ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్య మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు దక్కడం గర్వంగా ఉందన్నారు.దీన్ని ఒక గౌరవంగా,బాధ్యతగా భావిస్తున్నానని మహాలక్ష్మయ్య అన్నారు. ఈ గుర్తింపు వల్ల ప్రపంచానికి తమ 'ఆరోగ్య డైట్' గురించి, తన గురించి తెలిసే అవకాశం ఏర్పడిందని తెలిపారు.తమ ఆరోగ్య డైట్ ద్వారా లక్షలాది మందిని ఆరోగ్యవంతులను చేశామని పేర్కొన్నారు.కొత్త పద్ధతుల్లో తాము తయారుచేసే ఆహార పదార్థాలతో రుచిని ఆస్వాదిస్తూనే ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఆయన వివరించారు.ఈ ఘనత సాధించడంలో సహకరించిన డాక్టర్ వెంకటకృష్ణా రెడ్డి, నరేందర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమ అరెస్టుల పర్వాన్ని నిలిపి వేయాలి

## ప్రగతి శీల మహిళా సంఘం అధ్యక్షులు జి. అనసూయ

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవరంగల్ లో తలపెట్టిన ఆదివాసి మక్కుల పోరాట సంఘీభావ వేదిక సభకు అనుమతి ఇవ్వకపోవడమే కాకుండా చైతన్య మహిళా సంఘం కన్వీనర్ జ్యోతిని అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్స్టేషన్లో పెట్టడం అప్రజాస్వామికమని ప్రగతి శీల మహిళా సంఘం అధ్యక్షురాలు జి. అనసూయ అన్నారు. మహిళలను రాత్రిపూట పోలీస్స్టేషన్లలో ఉంచకూడదన్న కనీస నిబంధనలు కూడా పాటించకపోవడం విచారకరమన్నారు. సభలు, సమావేశాలు జరిగినపుడల్లా ముందుస్తుగా సంఘాల నాయకులను ఏ కారణం లేకుండానే అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదని, ప్రజాస్వామిక పాలనను గ్యారెంటీగా ప్రకటించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, రాజ్యాంగ బద్ద హక్కులను కాలరాస్తు అక్రమ అరెస్టుల పర్వాన్ని నిలిపి వేయాలని ఈ సందర్భంగా అధ్యక్షురాలు అనసూయ, కార్యదర్శి అందె మంగలు డిమాండ్ చేశారు.



రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సత్యాగ్రహ దీక్ష ఇందిరా పార్క్ వద్ద చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బీసీ నాయకులు వీరమల్ల కేశవ రావు గారు సంఘీభావం తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణమోహన్ రావు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, మహాత్మ జ్యోతిబాపూలే రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# 'డా.ఎలిపి' కవితా ప్రతిభ!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ప్రభుత్వ సిటీ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ డా.ఎలిపి రత్నప్రసాద్ ఇటీవల విస్తృతంగా సాహితీవేడుకల్లో పాల్గొంటున్నారు. డా.దాశరథి రంగాచార్య 97వజయంతి కవిసమ్మేళనంలో కవితాగానం చేసారు. డా.ఎలిపి కేవలం అధ్యాపక వృత్తికే పరిమితం కాకుండా భాషా సాహిత్యాలకు విశేష సేవలను అందిస్తున్నారు. పలు యూనివర్సిటీల్లో జరుగుతున్న జాతీయ సదస్సులోనూ పాల్గొని తన ప్రతిభ చూపుతున్నారు.నగరంలో ప్రభుత్వ .ప్రైవేట్ సంస్థలు నిర్వహించే కవిసమ్మేళనాలు, సాహితీకార్యక్రమాల్లో తరచూ పాల్గొంటూ తన ప్రతిభకు కీర్తిని సాధిస్తున్నారు. తనకు తెలంగాణ సాహిత్య అకాడమీలో జరిగిన కవిసమ్మేళనంలో సన్మానం జరిగిందని చిక్కడపల్లిలో ఆయన ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.రంగస్థలంపై కూడా డా.ఎలిపి రత్నప్రసాద్ ప్రతిభచూపడం గమనార్హం.తాను వివిధ సాహితీ వేదికలపై ప్రతిభ చూపేందుకు అవకాశాలు కల్పిస్తున్న సాహితీసంస్థలకు ఆయనకృతజ్ఞతలు తెలిపారు. !!

# రక్త దాన శిబిరం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బ్రహ్మకుమారీస్ చిక్కడపల్లి శాఖ ఆధ్వర్యంలో విశ్వ బంధుత్వ దినోత్సవం గా రాజయోగిని దాదీ ప్రకాశమణి 18వ స్మృతి దినం పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాలుసోమ వారం అరోరా డిగ్రీ పి.జి. కళాశాల, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, చిక్కడపల్లిలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ , ప్రిన్సిపాల్ ఆజయ్ కుమార్ , ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సి జి ఎం.చంద్రమణి , తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ బ్లడ్ బ్యాంకు డా.పవన్ , బ్రహ్మ కుమారీస్ చిక్కడపల్లి శాఖ ఇన్‌చార్జ్ బి.కె. జయశ్రీ , గాంధీనగర్ శాఖ ఇన్‌చార్జ్ బి.కె. శోభ , బి.కె. సుమలత పాల్గొన్నారు. అదే విధం గా బా గ్ లింగంపల్లి లోని బి ఆర్ అంబేద్కర్ కళాశాలలో ను రక్త దాన శిబిరం నిర్వహించారు అతిథులు గా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్,సామాజిక కార్యకర్త లింగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బి.కె. జయశ్రీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాపాయ స్థితిలో మనిషికి అందించే గొప్పదైన పుణ్యకార్యం, దాదీ ప్రకాశమణి స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి– అని తెలిపారు

## 69 అడుగుల ఖైరతాబాద్ మహాగణపతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటవుతున్న 69 అడుగుల భారీ మహాగణపతి వినాయక ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు. సోమవారం ఆయనను కలిసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, హడక్ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా హడక్ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, బాక్సర్ అశోక్, రాజ్‌కుమార్, వీణా మాధురి, మహేష్ యాదవ్, కే. రాజు, రోహిత్ యాదవ్ తదితరులు ముఖ్యమంత్రికి ఉత్సవాల ఏర్పాట్ల వివరాలను తెలియజేశారు. పూజారి రంగరాజాచార్యులు సీఎం రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం చేసి విజయవంతమైన పాలన అందించాలని ఆశీసులు అందించారు. ప్రతి సంవత్సరం విశేషంగా జరిగే ఖైరతాబాద్ మహాగణపతి ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.



## మాడభూషి శ్రీధర్ అసాధారణ కృషీవలుడు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :పాత్రికేయునిగా, న్యాయ కోవిదునిగా, రచయితగా,న్యాయ శాస్త్ర పరిశోధకుడిగా,బహు గ్రంథ కర్తగా డాక్టర్ మాడభూషి శ్రీధర్ అసాధారణ కృషి కి పేరు పొందారని వక్తలు ప్రశంసించారు. సోమవారం సాయంత్రం తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ దేవులపల్లి రామానుజరావు 108వ జయంతి ఉత్సవంలో కేంద్ర సమాచార పూర్వ కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ కు రామానుజరావు పురస్కారం ప్రదానం చేశారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీధర్ కు 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు. దేవులపల్లి రామానుజరావు సారస్వత పరిషత్తు, సాహిత్య అకాడమీ వేదికల ద్వారా తెలుగు భాషా సాహిత్య రంగాలకు అందించిన సేవలు ఇతర సాధ్యమని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. 50 సంవత్సరాలు సారస్వత పరిషత్తు కోసమే తమ యావచ్ఛక్తిని ధారవోసారని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ1953లో అలంపురంలో దేవులపల్లి రామానుజరావు అధ్యక్షతన జరిగిన పరిషత్తు సభలది గొప్ప చరిత్ర అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్ సభ్యులు గానే కాకుండా రెండు మార్లు ఉపాధ్యక్షులుగా కూడా రామానుజరావు సేవలందించారన్నారు. సాహిత్య అకాడమీ ద్వారా తెలుగు సాహిత్యంలోని గొప్ప గ్రంథాలను,నిఘంటువుల ను,వృత్తి పదకోశాలను అందించారని తెలిపారు. మాడభూషి శ్రీధర్ స్పందన తెలియజేస్తూ తమ తండ్రి ఎమ్మెస్ ఆచార్య స్థాపించిన జనధర్మ పత్రికలో పాత్రికేయ జీవితం ప్రారంభించి,ఎదురుచూడని ఎన్నో అవకాశాలు వినియోగించుకుంటూ వివిధ రంగాల్లో తన వంతు కృషి సాగిస్తున్నానని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ మాడభూషి శ్రీధర్ తెలుగు, ఆంగ్లభాషల్లో 60 గ్రంథాలు రచించారని, కేంద్ర సమాచార కమిషనర్ గా 25 వేల తీర్పులు వెలువరించారని, న్యాయ శాస్త్ర విషయాలపై అనేక పరిశోధనలు చేశారని తెలిపారు. పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ సిల్మా నాయక్ సభను నిర్వహించారు.

# మట్టి వినాయకుల పంపిణీ చేసిన విజయా రెడ్డి

### పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలనీ భక్తులకు విజ్ఞప్తి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసి) ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఖైరతాబాద్ లైబ్రరీ సర్కిల్ (బడా గణేష్) వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి , ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి, పాల్గొని స్థానిక ప్రజలకు మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా విజయరెడ్డి మాట్లాడుతూ, "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరం. మట్టి గణపతులను వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు శు భ్రమైన వాతావరణాన్ని అందించగలము" అని తెలిపారు. వినాయక ఉత్సవాలను ఆచారవ్యవహారాలకు భంగం కలగకుండా, పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డికి ఆహ్వానం

సోమాజిగూడ/ మేజర్ న్యూస్: ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ్ ఆడ్ హక్ కమిటీ తరపున మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరవనీయులు చింతల రామచంద్ర రెడ్డి గారికి కుటుంబ సమేతంగా గణేశుడి దర్శనానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, గజ్జెల నాగేష్, ప్రేమ రాజ్, మహేష్ యాదవ్, వంశీకృష్ణ, ఆదర్శ్, మురళీ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లు, ప్రత్యేక కార్యక్రమాల వివరాలను చింతల రామచంద్ర రెడ్డికి వివరించారు. ప్రతీ ఏటా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని, ఈసారి మరింత విశేషంగా నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.



## 28,300 మంది రన్నర్లతో మెరిసిన ఎన్ .ఎం డి .సి హైదరాబాద్ మారథాన్ 2025




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎన్ .ఎం డి .సి హైదరాబాద్ మారథాన్ 2025 ను ట్రాఫిక్ జాయింట్ సీపీ డీ. జోయల్ డేవిస్ ఆదివారం పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన "మారథాన్ అనేది మనిషి సామర్థ్యానికి సాంకేతికత" అని పేర్కొన్నారు. 14వ ఎడిషన్‌గా నిర్వహించిన ఈ మారథాన్‌లో ఫుల్, హాఫ్, 10%ఖ% విభాగాల్లో మొత్తం 28,300 మంది రన్నర్లు పాల్గొనడం విశేషం. గచ్చిబౌలి వద్ద ముగిసిన ఈ రన్‌లో దేశంలోని 150కి పైగా నగరాల నుండి 5,000 మంది పాల్గొన్నారు. ఎన్ .ఎం డి .సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కామర్షియల్) కె. ప్రభీన్ కుమార్ మాట్లాడుతూ, "ఆరోగ్యవంతమైన జనాభా బలమైన దేశానికి పునాది" అన్నారు ఐ. డి .ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ హెడ్బిజినెస్ ఎక్సలెన్స్ శ్రీపద్ శిండే ఈవెంట్‌ను భాగస్వామ్యం చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ మారథాన్ భారతదేశంలోని ప్రముఖ కమ్యూనిటీ స్పోర్టింగ్ ఈవెంట్లలో ఒకటిగా నిలిచిందనీ నిర్వాహకులు పేర్కొన్నారు.



హయత్ నగర్, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి, 4 బైక్ లను స్వాధీనం చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ ఎండి మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 14న ఫతుల్లా కూడా కు చెందిన శివకుమార్ గౌడ్ తన బైక్ పోయిందని నాగుల్ పిఎస్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి నల్గొండ జిల్లా మోత్కూరు గ్రామం వడ్డేపల్లి చందు, మిర్యాలగూడ కు చెందిన కన్నబోయిన జ్ఞానేశ్వర్ లుగా వారిని గుర్తించారు. విచారణలో చందు గతంలో మోత్కూరు, వలిగొండ, అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లలో బైక్ చోరీలు చేసి ఆయా కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినట్లు తేలింది. నాగోల్ పరిధిలో రెండు బైకులు, నల్గొండ జిల్లా నకరేకల్, నార్కట్పల్లి పరిధిలో రెండు బైకులు చోరీ చేసినట్లు వారు ఒప్పుకున్నారు. దీంతో వారి నుంచి నాలుగు బైకులను రికవరీ చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సిఐ వివరించారు.

# పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 తారీకు గోడ ప్రతిక ఆవిష్కరణ

### లలిత కళాతోరణం లో జరగబోయే సభకు ఉద్యోగులు విరివిగా పాల్గొనాలని సంఘం పిలుపు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): టిజిఈ జెఏసి ఆదేశాల మేరకు లిపెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం సభకులి సంబంధించిన గోడపత్రికను హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఎంబి కృష్ణ యాదవ్, జిల్లా సెక్రెటరీ %ఒ%హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి డైరెక్టర్ (అడ్మిన్) అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో వాటర్ బోర్డు సిబ్బందితో గోడ పత్రికను రిలీజ్ చేశారు. పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం సభకు తమ హక్కుల సాధనకై ఐక్యతతో విరివిగా పాల్గొనాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో టి.జి.వో హైద్రాబాద్ జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ డా.క్రొత్త విద్యా సాగర్, పబ్లిసిటీ సెక్రెటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు సురేష్ ,సరస్వతి, భీమ్ సింగ్, సుజాత, అనురాధ, హరిశంకర్, శ్రీనివాస్, కిరణ్ లాల్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి-జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్






సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలపై అందజేసిన అర్జీలను పరిశీలించి సత్వరమే వాటిని పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్ పలానితోకల్సి ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలనుంచి అందిన దరఖాస్తులను శాఖల వారిగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈరోజు ప్రజావాణిలో 238 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. వాట్సాప్ ప్రజావాణిద్వారా హైదరాబాద్ జిల్లాకు సంబంధించి 100 దరఖాస్తులు అందినట్లు,వాటిలో 78 పరిష్కరించగా,మిగిలిన 22 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, కలెక్టరేట్ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సంబంధిత అధికారులు,తహసిల్దార్లతో సమీక్షించారు. అనంతరం కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో 5000ల మట్టి వినాయక విగ్రహాలను వినాయక చతుర్థి పండుగ నేపథ్యంలో,నేడు 3500 విగ్రహాలను అధికారులు,ఉద్యోగులు,సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ముద్రించిన పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి.ఎం. పరిశ్రమలు పవన్‌కుమార్, డిటిడబ్ల్యు. కోటాజీ,పి.డి. ఎస్సీ కార్పొరేషన్ డా. రమేష్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. సురేష్‌తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికేట్లను అన్యాయంగా నిలుపుదలచేసినందుకు రెండు విద్యా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసిన హెచ్.ఆర్.సి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్ గౌరవ డా. న్యాయమూర్తి షమీమ్ అక్తర్ అధ్యక్షతన,విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికేట్లను రెండు కళాశాలల యాజమాన్యాలు అన్యాయంగా నిలుపుదల చేసిన కేసుల్లో సోమవారం మానవ హక్కుల కమీషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. బాలనగర్‌లోని గౌతమి డిగ్రీ కాలేజీకి చెందిన ఓ విద్యార్థి బి.బి.ఏ. పట్టభద్రుడి ఒరిజినల్ సర్టిఫికేట్లు,టి.సి.,ప్రభుత్వ స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందనే సాకుతో నిలిపివేసిన గౌతమి డిగ్రీ కాలేజీ యాజమాన్యంకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా కమీషన్ జారీ చేసిన ఆదేశాల్లో ఇలాంటి చర్యలు రాజ్యాంగంలోని ఆర్టికల్-21 ప్రకారం విద్యా హక్కును ఉల్లంఘించడం అవుతుందని కమీషన్ పేర్కొంది. ఈనెల 28వ తేదిన కళాశాల చైర్మన్,ప్రిన్సిపల్‌ను కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశించడమేగాక,ఆదేశాల ప్రతులను మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్లకు,తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి అందజేయడం జరిగిందని కమీషన్ పేర్కొంది.

**బంజారహిల్స్‌లోని సుల్తాన్ -ఉల్ -ఉలూమ్ ఫార్మసీ కాలేజీకి కమీషన్ ఆదేశాలు.....** బంజారహిల్స్‌లోని సుల్తాన్ -ఉల్ -ఉలూమ్ ఫార్మసీ కాలేజీ యాజమాన్యంకు ఈనెల 21వ తేదిన కమీషన్ జారీ చేసిన ఆదేశాలను అమలు చేయకపోవడంతో,17 మంది విద్యార్థుల్లో 10 మంది విద్యార్థులు ఈనెల25వ తేదిన తిరిగి క మీషన్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కమీషన్ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంను పరిగణలోకి తీసుకుని ఈనెల 28వ తేదిన కళాశాల చైర్మన్,ప్రిన్సిపల్‌లను కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశించింది. ఈ సందర్భంగా విద్యార్థుల సర్టిఫికేట్లను అన్యాయంగా నిలిపివేయడం,వారికి విద్య,ఉపాధి అవకాశాలను నిరాకరించడం అవుతుందని,ఇది మానవ హక్కుల ఉల్లంఘనకిందకు వస్తుందని కమీషన్ మరోసారి స్పష్టం చేసింది. గత ఆదేశాలను గుర్తు చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి కేసులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమీషన్ హెచ్చరించింది.

# ప్రజావాణిలో అందిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కమీషనర్ ఆర్.వి.కర్ణన్
- జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 194 ఆర్జీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్ఓడి లు కృషి చేయాలన్నారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 81 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 42, ల్యాండ్ అక్విజిషన్ విభాగానికి 10, ఇంజనీరింగ్ విభాగానికి 7, ట్యాక్స్, శానిటేషన్, అడ్మిన్ విభాగాలకు 4 చొప్పున, హౌసింగ్ విభాగానికి 3, ఫైనాన్స్, ప్రాజెక్ట్ విభాగాలకు 2 చొప్పున, యు.బి.డి, విజిలెన్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా ఒక ఫిర్యాదు అందింది. జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 113 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 51, సికింద్రాబాద్ జోన్ లో 29, శేరిలింగంపల్లి జోన్ లో 17, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్, ఖైరతాబాద్ జోన్ లలో 4 చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు పంకజ, గీతా రాధిక వేణు గోపాల్, మంగతాయారు, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్, డిప్యూటీ సిఈ లు సంపద, పనస రెడ్డి, పి, హౌసింగ్ ఈ ఈ పి.వి రవీందర్, రాజేశ్వర్ రావు, ఎలక్ట్రిసిటీ ఈ ఈ మమత, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ అధికారి దుర్గాన భాను తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గర్జనకు ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతు



హయత్ నగర్, మేజర్ న్యూస్: బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆర్ కృష్ణయ్య చేపట్టిన దీక్షకు సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కత్తుల కృష్ణమూర్తి, నాయకులు శివకుమార్, చిరంజీవి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకై ఆశా వర్కర్ల మహాధర్నా!!

## సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి హరీశ్‌రావు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం(ఆశా) , బీఆర్‌టీయు అనుబంధ సంఘం రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కువద్ద తమ హక్కుల సాధనకోసం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. తెలంగాణ అన్ని జిల్లాల నుండి ఆశావర్కర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రెండేళ్ళుగా ఆశావర్కర్లను పట్టించుకోకుండా, వారికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రప్రభుత్వం తమనిర్లక్ష్యం చేస్తుందని ఆశావర్కర్లు తెలంగాణ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.తెలంగాణ గ్రామీణ ఆరోగ్యకార్యకర్తల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.సంతోష, ప్రధానకార్యదర్శి బి.మంజుల, బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షలు జి.రాంబాబు యాదవ్, ముఖ్యసలహాదారు బి.శివకుమార్ ఈ ధర్నాకు సారథ్యం వహించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై ఆశావర్కర్లకు సంఘీభావం తెలిపారు. తెలంగాణప్రభుత్వం ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆశావర్కర్లను నిరంతరం కంటికి రెప్పలా కాపాడుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశావర్కర్ల జీతాలను18వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కమిషన్ల వచ్చే పథకాలకే నిధులు కెటాయిస్తుందని, ఆశావర్కర్ల కు ఇచ్చిన హామీల అమలుకు మాత్రం నిధులు ఎందుకు కెటాయించడం లేదని? -ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని, విఫలమైందన్నారు. సందప పెంచి పంచుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం పంచడం మాని దంచడం మొదలు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవును ఆశాలకు ఇవ్వాలని , పదవీ విరమణ వయస్సును 60 నుండి 62కు పెంచాలన్న ఆశాల డిమాండ్లు తీర్చదగ్గవని అన్నారు. వృద్ధులకు ఇచ్చే బీపీ గోలీలను(టెల్మా టాబ్‌లెట్స్) ప్రభుత్వం సరఫరా చేయడం లేదన్నారు.సీజనల్ వ్యాధుల నిర్మూలనకు గత ప్రభుత్వం అదనంగా నిధులు ఇస్తే ఈ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదన్నారు.గ్రామాల్లో మలేరియా ,డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.ఓయూ కి ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి అమలు చేయాలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదన్నారు.అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశాలను ప్రభుత్వం పట్టాంచుకోవడం లేదని మహిళామంత్రులు సీతక్క, సురేఖలు ఏం చేస్తున్నారని, మహిళల బాధలు వారికి పట్టవా? అని ఆయన ప్రశ్నించారు.స్థానిక ఎన్నికల లోపు ఆశావర్కర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని లేకుంటే స్థానిక ఎన్నికల్లో ఆశాలు తమ సత్తా చూపుతారని మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్ రూమ్‌లు, తెల్ల రేషన్‌కార్డులు ఆశాలకు ఇవ్వాలని కోరారు. ఆశాలకు ఇచ్చేది గౌరవ వేతనమేనని అందుకే ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ఆశాలకు వర్తింపచేయాలని కోరారు. ఆశాల జీతాల పెంపు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశావర్కర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.సంతోష డిమాండ్ చేసారు.ఉద్యోగ విరమణ సమయంలో రూ.2లక్షలు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వాలని కోరారు.ఆరోగ్యభీమా, ఉద్యోగ భద్రత కల్గించాలని అధికారులనుండి వేధింపులు ఆపాలని కోరారు.పని ఒత్తిడి తగ్గించాలని వెయ్యిమందికి చేయాల్సిన సేవ 10వేలమందికి అందిచాల్సి వస్తుందన్నారు.ప్రమాధ భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఏఎన్‌ఎం ఉద్యోగాల నియామకాల్లో ఆశాలకు వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. ఆశాలకు ప్రభుత్వ స్కీంల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఆశా వర్కర్లు చనిపోతే అంత్యక్రియల నిమిత్తం రూ.50వేలు ఇవ్వాలని కోరారు. ఈ ధర్నాలో ఆశా సంఘాల నుండి ప్రధాన నేతలు హాజరయ్యారు. రేణుక,యాదమ్మ,సమత,లక్ష్మీ, వాణి,స్వరూప, రభియా,సహారాభాను, మంజుల ,రాధ,లలిత,భవాని,మాధవి, దీన, విద్యారాణి, జయమ్మ..తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై అభ్యంతరాలు 26వ తేదీలోగా సమర్పించాలి

## ● జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ ● పార్టీలు వెంటనే బూత్ ఏజెంట్ల జాబితా అందజేయాలి

## ● జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 79 కొత్త పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ సూచన మేరకు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై అభ్యంతరాలు ఈ నెల 26వ తేదీ లోగా సమర్పించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియలో భాగంగా పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్ పై జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ... ఇప్పటివరకు ఉన్న 320 పోలింగ్ స్టేషన్ల స్థానంలో 408 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించామని తెలిపారు. గతంలో 132 లొకేషన్లలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 139 లొకేషన్లలో ప్రతిపాదించామని వివరించారు. అదనంగా 79 కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ రేషనలైజేషన్ నివేదికను ఈ నెల 28వ తేదీ లోగా ఎన్నికల కమిషన్‌కు పంపించాల్సి ఉన్నందున, అభ్యంతరాలను 26వ తేదీ లోగా తప్పనిసరిగా సమర్పించాలని కమిషనర్ సూచించారు.

**బూత్ లెవెల్ ఏజెంట్లు..** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 329 పోలింగ్ స్టేషన్లకు బూత్ లెవెల్ అధికారులు (%దీూా%లు) అందుబాటులో ఉన్నారని కమిషనర్ తెలిపారు. అయితే, కొన్ని రాజకీయ పార్టీలు మాత్రమే బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితా సమర్పించాయని, ఇంకా ఇవ్వని పార్టీలు వెంటనే జాబితా అందజేయాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేసిన 79 పోలింగ్ స్టేషన్లకు బూత్ లెవెల్ అధికారులను త్వరలోనే నియమిస్తామని చెప్పారు.

**క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్...** జనవరి 6 నుండి ఆగస్టు 15 వరకు మొత్తం 19,237 ఓటర్ల నమోదు దరఖాస్తులు అందగా, అందులో 3,767 తిరస్కరించబడ్డాయని, ఇంకా 16 పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్ వివరించారు. ఫారం 6 ద్వారా వచ్చిన 5,426 దరఖాస్తుల్లో 1,478 తిరస్కరించబడ్డాయని, ఫారం 7 ద్వారా వచ్చిన 3,453 దరఖాస్తుల్లో 1,010 తిరస్కరించబడ్డాయని, 12 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 ద్వారా వచ్చిన 10,358 దరఖాస్తుల్లో 1,279 తిరస్కరించబడ్డాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల అదనపు కమిషనర్ మంగతాయారు, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ ఈవోఆర్. రజనీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు, రాజకీయ పార్టీల తరఫున బహుజన్ సమాజ్ పార్టీ నుండి నందేష్ కుమార్, భారతీయ జనతా పార్టీ నుండి పి. వెంకటరమణ, పవన్ కుమార్, సుప్రియ గౌడ్, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి విజయ్ మల్లంగి, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) నుండి ఎం. శ్రీనివాసరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి రాజేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నుండి బి.వై. శ్రీకాంత్, విజయ రత్న, ఏఐ ఎంఐఎం పార్టీ నుండి సయ్యద్ ముస్తాక్ కలియుల్లా తదితరులు పాల్గొన్నారు.

# లలిత సంగీత పోటీ విజేతలు వీరే...!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃనవ్య నాటక సమితి ఆధ్వర్యంలో 26వ ఏవీ సావిత్రి లలిత సంగీత పోటీలు 2025"-ఫలితాలను ప్రకటించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణప్రభుత్వం ట్రెజరీస్,ఎకౌంట్స్ డిప్యూటీ డైరెక్టర్ జీ.వసుంధర, టి.శ్రీనివాస్ (భారత్ బయోటెక్),కలగా కృష్ణమోహన్, జీవీప్రభాకర్,డి.సురేఖామూర్తి,ఆకుల రజిత- అతిథులుగా పాల్గొన్నారు. ఎం.ప్రసన్నలక్ష్మి(ఆకాశవాణి, దూరదర్శన్ ' ఏ ' ట్రాప్ గ్రేడ్ సింగర్)ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లలిత సంగీత విజేతలతో సంగీత విభావరి నిర్వహించారు. ఆర్.మాధవి, బి.వినోద్‌బాబులు విభావరిని సమన్వయం చేసారు.యూవీఎల్ ఆనంద( సంస్థ ఛైర్‌పర్సన్),వి.విజయకుమార్ (అధ్యక్షులు), డా.బీఎన్.శ్రీనివాసరావు(కో-ఛైర్మెన్), యూహెచ్ హరినాథ్‌బాబు(కోశాధికారి), ఎన్.సుధామాల(కోఆర్డినేటర్), ఆర్ఎన్.సుధారాణి(ప్రధానకార్యదర్శి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.విజేతలు వీరు-ఏ.నమస్మిత, యశస్విని, సాత్విక-సీనియర్ సెక్షన్ విజేతలుగా నిలిచారు. జూనియర్ సెక్షన్‌లో విజేతలు వీరే-విశాల్ ఆర్యాన్, అలేఖ్య మాధవపెద్ది, జీ.వీణా మధులిక, వి.మేధాసాహితి, సుధీక్ష, తనిష్కా, శ్రీప్రజ్ఞా, సౌమ్యలు విజేతలుగా నిలిచారు.సబ్‌జూనియర్ సెక్షన్‌లో కూడా విజేతలను ప్రకటించారు.

# వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి సహకరించాలి

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి వినతి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి సహకరించాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. సోమవారం ఆమె మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వివిధ సమస్యల పరి ష్కారానికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. వాజ్ పేయి నగర్, వినాయక్ నగర్, కాకతీయనగర్ లలో ఆర్ యుబీ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరైనా, ఈ పనుల ఇంకా ప్రారంభం కా లేదని,ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. వినాయక్ నగర్ ఎస్సీ బస్తీలో కమ్యూనిటి హాల్ నిర్మాణం,3 ప్రాంతా ల్లో 3 పవర్ బోర్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు.



**జలమండలి అధికారులతో భేటి...** అనంతరం కార్పొరేటర్ క్యానంరాజ్యలక్ష్మి , జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ ని ఆయన కార్యాలయంలో కలిశారు. శ్రీయ హాస్పిటల్ లైన్ లో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్ లైన్ పనులు వెంటనే ప్రారం భించాలని కోరుతూ ఆమె వినతిపత్రం సమ ర్పించారు.

**ప్రభుత్వ భూములను కాపాడాలి...** మల్కాజిగిరి మండల పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ భూముల ను కాపాడాలని కార్పొరేటర్ క్యానం రాజ్యల క్ష్మి కోరారు. సోమవారం ఆమె, మల్కాజిగిరి ఎమ్మార్వో సీతారాంను ఆయన కార్యాలయం లో కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి దీన్ దయాళ్ నగర్ లో పర్యటించారు. సీని యర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు జన్మదిన వేడుకలో ఆమె పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, మల్లేష్, సాయిసురేష్, గోపాల్, కిరణ్, పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. వినాయకచవితిని పురస్కరించుకుని సోమవారం వివేకానంద నగర్ లోని తన కార్యలయంలో మట్టి వినాయకుల ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవడాన్ని ఒక బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎండి ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,జోగిపేట భాస్కర్, అష్రాఫ్, లక్ష్మణ్ రావు,ఆనంద్, శోభన్, అశోక్ రెడ్డి కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను వ్యవస్థాపక నిర్వాహకులుగా మార్కెటింగ్ లీడర్లుగా చేయాలని లక్ష్యం

## ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు

### -ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లో స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఒక విభాగమని, కాలేజీలోని మైనింగ్, ఐటీ, పవర్ అండ్ ఎనర్జి, క్లయిమేట్ చేంజ్, సివిల్ ట్రాన్స్ పోర్టేషన్ ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ తదితర విభాగాల్లో దేశంలో పనిచేస్తున్న ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చినట్లుగానే ఇదే సంస్థలో 2008 లో ప్రారంభించిన స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ లో మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది వారిని మార్కెటింగ్, ఫైనాన్స్, పవర్, ఐటీ, టెలి కమ్యూనికేషన్స్ తదితర రంగాల్లో ఒక లీడర్ లాగా, ఒక వ్యవస్థాపక నిర్వాహకులుగా, ఒక మార్గదర్శి లాగా తీర్చిదిద్దాలనుకుని పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజిమెంట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజిమెంట్ కోర్సులను ప్రారంభించామన్నారు. అనంతరం రామేశ్వర్ రావు 10టీవీ ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా స్థాపన కోసం 1981 ప్రాంతంలో దేశంలోని అనేక రాష్ట్రాలు ముందుకు వచ్చినప్పటికీ నాటి ప్రభుత్వం ఈ కాలేజ్ స్థాపన కోసం గచ్చిబౌలి లో 70 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వడం వలన ఆనాటి భారత రాష్ట్రపతి ఆర్. వెంకటరామన్ 1991 కాలేజ్ భవనాలను ప్రారంభించారని దేశంలోని వివిధ ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాలు, సంస్థల్లో పనిచేస్తున్న హై లెవల్, మిడిల్ లెవల్ ఇంజనీర్లను అధునాతన రీతిలో శిక్షణ ఇచ్చే ఒకే ఒక శిక్షణా సంస్థ ఆసియాలోనే ఇదొక్కటే అన్నారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టు విక్రమార్క, మాజీ ఐఏఎస్ డాక్టర్ జయప్రకాశ్ నారాయణ, మాజీ ఐపీఎస్ లక్ష్మీనారాయణ, ప్రముఖ నటులు మురళీ మోహన్ చేతుల మీదుగా కాఫీ టేబుల్ బుక్ అందుకున్న రామేశ్వర రావు మాట్లాడుతూ... ఇంజనీర్లకు ఇచ్చే శిక్షణతో పాటుగా విద్యార్థి లోకాన్ని కూడా ప్రయోజకులుగా వ్యవస్థాపకులుగా చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ లో చదివిన విద్యార్థులు ఇప్పటికే అమెజాన్, డెలాయిట్, ఐసీఐసీఐ, హెచ్ డి ఎఫ్ సి తదితర వాటిల్లో మంచి జీతంతో పనిచేస్తున్నారన్నారు. మిగితా అన్ని కాలేజీలకన్నా తక్కువ ఫీ సౌకర్యంతో ఈ రెండు కోర్సులను నడిపిస్తున్నట్లు, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తింపుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అశోక్, ఇతర ఫాకల్టీ సభ్యులు వివిధ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంటు అధికారులు హాజరైనారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డేది ..? : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు పది ప్రాంతాలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూములు, చెరువు నందు అక్రమ అనుమతులు ముఖ్యంగా బంధన్ కుంటలో కొన్ని ప్రైవేటు కన్స్ట్రక్షన్ లు రేణుక ఎల్లమ్మ కాలనీలో రోడ్ ను ఆక్రమించి రెండు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డే లేదా అంటూ ఆకులు సతీష్ అధికారులను ప్రశ్నించారు. ఓ కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా రిపోర్టుపై, నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన నోటీసులతోనే సరిపెడుతూ, అక్రమదారులపై చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు పూర్తి కావడానికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులను నిలదీశారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే అధికారులపై కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టులో కేసు వేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, కవితా రెడ్డి, తిలోక్, చంద్రశేఖర్, ఇతర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మండపాల వద్ద మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకోవాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: వినాయక మండపాల వద్ద మౌలిక సదుపాయాలకు జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. సోమవారం వినాయక చవితి పండగ నిర్వాహణకు మన్సూరాబాద్ డివిజన్ లో కాలనీ సంక్షేమ సంఘం భవనాలలో, వివిధ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఈ మేరకు సరూర్ నగర్, హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో, సర్కిల్ కు సంబంధించిన వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సంస్కృతికి ప్రతీక వేల సంఖ్యలో మండపాలు ఏర్పాటు చేస్తుంటారు కాబట్టి వినాయక మండపాల వద్ద తగిన మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైయినేజ్ పొంగకుండా చర్యలు, వెలుతురు, తాగునీటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించి మరియు వర్షాకాలం దృష్ట్యా డివిజన్ లో ప్రతీ చర్య ముందుగానే ప్రణాళికలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద మరియు హయత్నగర్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో తాత్కాలిక తాగునీటి కౌంటర్లు, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాలి. రద్దీ నియంత్రణ కోసం బ్యారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్లు చేపట్టాలని కోరారు. వినాయక శోభాయాత్ర మార్గాల్లో రోడ్డుల మరమ్మత్తులు, కిందికి ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని,స్ట్రీట్ లైట్ల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శానిటేషన్, కెమికల్ స్ప్రే, పారిశుధ్య సిబ్బంది సమృద్ధిగా మోహరింపు చేయాలన్నారు. భద్రత పరంగా పోలీస్ శాఖ, జిహెచ్ఎంసి సమన్వయం తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష ద్వారా మన్సూరాబాద్ డివిజన్ లో వినాయక చవితి పండగ ముందు నుంచే అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరాన్ని కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్పష్టం చేశారు. వినాయక చవితి పండుగ, నిమజ్జన శోభాయాత్రల సందర్భంగా భక్తులకు అండగా ఉండేలా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, కళ్లెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం, నాగోల్ సిఐలు మహేష్, మక్బూల్ జాని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి : ఏబీవీపీ




హైదరాబాద్,మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్‌పల్లి జిల్లా ఆధ్వర్యంలో చందానగర్ నగర శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చందానగర్ నగర కార్యదర్శి తరుణ్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, స్కాలర్ షిప్ లు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు..గతంలో పరిపాలించిన పది సంవత్సరాలు ఉన్న ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి వెలగబెట్టిందేమి లేదని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం అదే రీతిలో పాలన సాగిస్తున్నారని.ప్రజా పాలన పేరుతో ప్రజలకు సేవ చేయకుండా ఢిల్లీ పెద్దలకు సద్దులు మోస్తు ఈ ప్రభుత్వం దిగజారిపోయింది. ఈ సంవత్సర రాష్ట్ర బడ్జెట్ విద్యాశాఖకు 7% కేటాయించి విద్యా వ్యవస్థను అవహేళన చేయడం జరిగింది.ఇటు విడుదల చేయవలసిన 8312 కోట్ల రీయింబర్స్‌మెంట్ లు బకాయిలను కూడా కనీసం విడుదల చేయలేదన్నారు. 1200 మంది విద్యార్థుల బలిదానం పైన ఏర్పడిన ఈ తెలంగాణ మళ్ళీ విద్యార్థుల ఆర్తనాదాలకు కారణం అవుతుందన్నారు. చిన్న విద్యా సంస్థల నుండి యూనివర్సిటీల వరకు అంతటా విద్యా వ్యవస్థను కూని చేస్తున్నాయని ఈ ప్రభుత్వం. ఇకనైనా ఈ ఢిల్లీ పెద్దలకు సద్దులు మోసే ప్రభుత్వం చెల్లించకపోతే, %ఖాదీవ్రూ% ఎలాంటి కార్యాచరణకు సిద్ధంగా ఉందన్నారు.గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుంద హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ నగర సంయుక్త కార్యదర్శి సిద్దు , నగర అధ్యక్షులు సంతోష్ ,నగర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజిద్దాం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి ఇంచార్జి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2000 మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడం మానవ ధర్మం, పర్యావరణ పరిరక్షణకు గాను ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని అని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమలను వాడవద్దని సూచించారు.రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో డివిజన్ అభివృద్ధి

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సోమవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజ్, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఉప్పలపాటి ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా మియాపూర్ డివిజన్ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కె కృష్ణ చారి,సాయిబాబు, వీరేందర్,బివిఎన్ ప్రసాద్, వెంకట్ రెడ్డి, శ్రీధర్,సురేందర్‌నాథ్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో మహిళలందరికీ పెద్దపీట

### ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా పాలనలో మహిళలందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నిరుపేదలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో రాష్ట్రంలో సుస్థిర పాలన అందిస్తోందని ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరుపేద పేదింటి మహిళలకు ఉచిత కరెంటు 200 యూనిట్లు 500 కే గ్యాస్ అదేవిధంగా నిరుపేద మహిళలు నలుమూలలకు ఎక్కడికెళ్లినా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించినప్పటికీ ఒక్క రేషన్ కార్డు కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుపేదల ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డు పంపిణీ కొనసాగుతుందని అన్నారు. అదేవిధంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా చెరువులు కబ్జాలకు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన అనిశ్చిత ప్రజలు తిరస్కరించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన మొట్టమొదటగా హైడ్రా తో కబ్జాలు తొలగించి చెరువులు సుందరికరణ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని నల్ల చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి ప్రజలందరికి ప్రజా ప్రయోజనాత్మకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తూ అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు..

# విఎన్ఆర్‌లో 2025 ఆరంభ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 2025 ఆరంభ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇంజినీరింగ్ విద్యార్థుల 31వ బ్యాచ్ కు సాదర స్వాగతం పలికారు. 1995లో స్థాపించబడినప్పటి నుండి 30 సంవత్సరాల అకడమిక్ ఎక్సలెన్స్ కు గుర్తుగా నిలిచిన ఈ కార్యక్రమం, కొత్త విద్యార్థులకు స్పష్టమైన ఆశయాన్ని నిర్దేశించింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపిఎస్ జనరల్ సెక్రటరీ కోడె దుర్గప్రసాద్ విద్యార్థులను సంపూర్ణ అభ్యాస ప్రయాణాన్ని చేపట్టాలని స్ఫూర్తినిచ్చారు. స్వతంత్ర ఆలోచన, అభివృద్ధి కోసం ప్రశ్నలు అడగడం, స్వేచ్ఛ బాధ్యతతో కూడుకున్నదని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్ బాబు విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, స్మార్ట్ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. మాజీ అధ్యక్షుడు డా. డి. ఎన్. రావు తరగని విలువలను బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సి. డి నాయుడు, డైరెక్టర్ చెన్నకేశవరావు, అకాడమిక్ ప్రోగ్రెషన్ శివ నారాయణ, స్టూడెంట్ ప్రోగ్రెషన్ టీ. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కే హరీష్, చంద్ర ప్రసాద్, కోశాధికారి అజయ్ నార్నె, సభ్యులు టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

